8203



సంపుటం

Recommended for use in all the public libraries and school libraries by the Director of Public Libraries, Andhra State, Madras, vide Proceedings Dis. No. 30/55 dated 6th January 1955.



స్రవంతి

మాఘ మాసం నుంచి స్రవంతి సంవత్సర చందా రు. 3-0-0 లకు
పెంచబడినది, మాఘ మాసానికి పూర్వం చందాదారులుగా
చేరిన వారికి ఈ మార్పు వర్తింపదు,
విడి ప్రతి రు. 0-4-0 మాత్రమే.

స్రవంతి - సూచనలు

1. స్రవంతి ప్రతినెల 10వ తేదీన చందాదార్లకు పంపబడును.
2. ఉత్తర ప్రత్యుత్తరములు జరుపునప్పుడు ప్రతి చందాదారూ తనకు నిర్ణయింపబడిన సంఖ్యనుగూడా తెలియజేయవలెను.
3 కనీసం మూడునెలలైనా వరుసగాలేనిది చిరునామా మార్పు అంగీకరించబడదు. చిరునామా మార్పును కోరువారు తగినంత ముందుగా కార్యాలయమునకు తెలియజేయవలెను.
4. సమీక్షకు పుస్తకములను పంపువారు రెండు ప్రతులను తప్పక పంపవలెను. పుస్తకములను పంపినవారు వెంటనే సమీక్షను ప్రచురించుమని ఉత్తరములు వ్రాసి ప్రయోజనం లేదు. వీలువెంబడి అన్ని పుస్తకములూ సమీక్షించబడ గలవు.
5. రచయితలు తమ రచనలను కాగితమునకు ఒకవైపునే వ్రాసి పంపవలెను. అక్షరములు సాధ్యమైనంత స్పష్టంగా ఉండడంగూడా అవసరము.
6. తమ రచనలను తిరిగి పంపమని కోరువారు 0—2—0 తపాలా బిళ్ళలను పంపవలెను.

సంవత్సరం చందా
రు. 3—0—0

విడి ప్రతి
అ. 0—4—0

స్రవంతి

సంపుటి ౧ | మాఘ మాసము, జయ సంవత్సరము || సంచిక ౧౧

సంపాదకీయం

ఆంధ్ర పితామహునికి పద్మభూషణ బిరుదు

ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారికి పద్మభూషణ బిరుదు నొసగినందులకు కేంద్రప్రభుత్వంవారిని అభినందిస్తున్నాము. తెలంగాణంలో శ్రీ హనుమంతరావు పంతులుగారు పాల్గొనని ప్రజా ఉద్యమం ఏదీ లేదనడంలో అతిశయోక్తిలేదు. ఆంధ్రమహాసభకు రూపుదిద్దడంలో పంతులుగారు చేసిన కృషిని తెలంగాణమూ, యావదాంధ్రదేశమూ ఎన్నటికీ మరువజాలదు. వృద్ధాప్యంలోగూడా పంతులుగారు అమూల్యమైన సలహాలనిచ్చి హైదరాబాదులోని అనేక సంస్థలకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తోడ్పడి దేశమంతటా నవజాగృతివికాసానికి విశేషకృషి చేస్తున్నారు. ప్రజాక్షేమానికి తమ జీవితాన్ని అంకితంచేసిన ఆంధ్ర పితామహునికి భక్తిపూర్వకమైన మా శ్రద్ధాంజలిని సమర్పిస్తున్నాము.

హిందీ కమీషన్

భారతరాజ్యాంగచట్టం అంగీకరింపబడి ఐదు సంవత్సరాలు పూర్తి అయినది. రాజ్యాంగచట్టం హిందీని రాజభాషగా అంగీకరించినది. 351 వ సూత్రప్రకారం రాజభాష స్వరూపం నిర్వచించబడినది. 8వ అనుసూచిలో ఉల్లేఖింపబడిన ప్రాంతీయభాషారూపంలోనున్న హిందీకీ, 351వ సూత్రం ప్రకారం రూపొందెడి హిందీకీ వ్యత్యాసమున్న సంగతి వేరుగా స్పష్టంచేయవలసిన అవసరంలేదు. రాజభాషగా రూపొందెడి హిందీని ప్రభుత్వ వ్యవహారాలలో ప్రవేశపెట్టుటకు తగిన పరిస్థితులు దేశంలో ఉత్పన్నమైనవో లేవో ఆలోచించి సలహానిచ్చుటకు రాజ్యాంగచట్టం ప్రకారం హిందీ కమీషన్ ఒకటి ఏర్పడవలసి ఉన్నది. బహుశా ఈ నెలాఖరులోగా రాష్ట్రపతి శ్రీ రాజేంద్రబాబుగారు ఆ కమీషన్‌ను నియమించగలరు. ఆ కమీషన్ వారు ఈ క్రింది విషయములపై ఒక నివేదికను తయారుచేసి రాష్ట్రపతికి సమర్పించగలరు.

1. కేంద్రీయ సంఘ ప్రభుత్వ ప్రయోజనముల నిమిత్తము క్రమేపి హిందీ భాషను ఉపయోగించుట.

2. సంఘ ప్రభుత్వ ప్రయోజనములన్నింటికిగాని లేక వాటిలో దేనికైనగాని ఇంగ్లీషు భాషను ఉపయోగించుట.
3. 348వ సూత్రంలో పేర్కొనబడిన ప్రయోజనము లన్నిటికిగాని, వాటిలో దేనికైనగాని ప్రయోగింపబడవలసిన భాష.
4. సంఘ నిర్దిష్టములైన ప్రయోజనముల కొరకు ఉపయోగింపబడవలసిన అంకెలు.
5. సంఘముయొక్క రాజభాష విషయంలోనూ, ఒక ప్రాంతీయ ప్రభుత్వం వారు ఇంకొక ప్రాంతీయ ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవలసి వచ్చుడును ఉపయోగింపబడవలసిన భాష.

ఈ పై విషయములన్నింటిపై కూలంకషంగా కొద్దిరోజులలోనే విచారణ జరుగనున్నది. హిందీప్రచారసంస్థలూ, హిందీ భాషాభిమానులూ ఇప్పటి నుండి తగిన ప్రయత్నంచేసి కమీషన్‌వారికి నచ్చజెప్పి రాజభాషయగు హిందీకి తగుస్థానం ఏర్పడునట్లు తోడ్పడగలరని ఆశిస్తున్నాము.

స్వవిషయం

శ్రీ ప్రతాపరెడ్డి స్మారక సంచికను పాఠకులకు అందజేసినాము. చాలా మంది మిత్రులు ఆ సంచికను ప్రశంసిస్తూ ఉత్తరాలు వ్రాసినారు. స్రవంతి యెడల సద్భావాన్ని వెలువరించిన మిత్రులందరికీ మా హృదయపూర్వకమైన అభివందనాలు.

ఇంతవరకూ స్రవంతి సంవత్సర చందా రు. 2-0-0 లు మాత్రమే వసూలు చేస్తూవచ్చాము. ఈ నెలనుండి కాగితం మార్చినాము. ఇంకా కొన్ని మార్పులు స్రవంతిలో తీసుకొని రావలెనని నిర్ణయించుకొన్నాము. రెండు రూపాయలలో పత్రికను ప్రచురించడం కష్టసాధ్యమైపోతున్నది పత్రిక ఎక్కువ నష్టాన్ని భరించవలసి వస్తున్నది. అందువలన రెండు రూపాయల చందాను మూడు రూపాయలుగా మార్చినాము. విడిపత్రిక ధరలో మార్పేమీలేదు. ఇంతకుపూర్వం చందాదారులుగా చేరినవారు వారి చందాగడువు పూర్తి అయ్యేవరకు మూడు రూపాయలు చెల్లించనక్కరలేదు. ఈ మార్పును పాఠకులు గమనించి మాకు చేయూత నొసగగలరని ఆశిస్తున్నాము.

గమనిక

ప్రతాపరెడ్డి స్మారక సంచికలో "సాహిత్యంలో అపభ్రంశ ప్రయోగములు" అనే వ్యాసాన్ని ప్రకటించడంలో శ్రీ కురుగంటి సీతారామయ్యగారి మనస్సుకు కష్టం కలిగించడం మా ఉద్దేశ్యంకాదు. ఆ వ్యాసంలో దొర్లిన ఒకటి రెండు వ్యక్తిగత విషయాలను గమనించనందుకు పెద్దలగు శ్రీ సీతారామయ్యగారికి మా క్షమాపణ.

—సంపాదకులు.

కవిత

పౌష లక్ష్మి

శ్రీ దాశరథి

బద్ధ కవాట గవాక్ష గేహమ్ములు
వెడలిరా వెరచెడి పిన్నపెద్ద
అంగార ధానికోత్సంగ సంగతవహ్ని
కాంచరో యనునట్లు కేలుసాచి
ఉష్ణపానీయ ముహుర్ముహు రాపేవ
నమువ లోమేను కోష్ణమొనరించి
తీక్ష్ణ మార్ద్వీక సంతృషిత కంఠావళి
నవ మధుక్షీర కాసవము వోసి.

అప్పటికి గూడ తగు వేడి నందలేమి తత నఖంపచ వక్షోజ తరుణమైన కామినీ దేహవల్లికై కాంక్ష రేపు పౌషమాసము శృంగార పోషకమ్ము.

పౌషము వనితా సుమనో మోషము, శృంగార రస విముగ్ధ జగత్సంతోషము, నగ్నాయిత తరువేషము, శిశిరాదిలోపచిత వేషంబుగా.

పచ్చ చేమంతులు తెచ్చె బాలయొకర్తు
నీల వేణిక నింత నింపుకొనగ,
బంతి పూవులు తెచ్చె పంతి యొక్కతె తన
ప్రియునికి మెడదండ వేయుకొరకు
బొండు మల్లెలు తెచ్చి పండువెన్నెల వోలె
ఇల్లెల్ల చల్లిపోయిన దొకర్తు
శ్రీ కాంచనమ్ముల చిన్నారి యొక్కతె
యొడినింత నింపి ముందడుగు వేసె.

కుసుమగంధియయ్యె, కుసుమాంగి యయ్యెను కుసుమహారయయ్యె కుసుమనేత్ర
కుసుమ బాణ శాత కుసుమాస్త్రములు తాకి కుసుమచాప వహ్ని కొరగింప.

అలా మనల కలతలంతరించెను నేడు ప్రియుడు పేర్మియసివి మరింత వెదకె జంట నుంట నాక ఒంటిగా నుంటిన కంటకమ్ము యయ్యె వింటియందు.

పాలకాయల రేగుబండ్ల స్నానాలాడి
క్రొంబట్టుపట్టమ్ము కూర్చికట్టి
నువ్వుల వెల్లంటమును మెక్కి పచ్చని
జామపండులను ముచ్చటగ నమలి
కొత్త బియ్యపు కూడు గురిచి త్రేన్పులు తీసి
పచ్చడోవలి ముదిపంట గోటికి
చకిలాల కిటకిట చప్పుళ్లు సేయగా
దవడ లాడించి రేబవళ్ళెల్ల.

ముంగిళుల రంగవల్లికల మురిసిపోవ ఘగ ఘగ ఘగాయమానమై భోగిమంట లన్ని దిక్కుల వెలుగొంది యంచెగింప వచ్చె సంక్రాంతి మానవాళికి శాంతి.

సిరుల యారోజుల విరుల ప్రాయపు గోల
కంతలో సిగ్గు పయ్యంట వేయ
పరిహాస మాలాడ వచ్చిన చిన్నారి
మరదలి మెడ కొంత బయపు వింత
తన యింటి చిన్నది సినిమొన్న నే వచ్చి
అప్పుడే నర్మహాస్యమ్ములాడ
పొరుగింటి నుండి సుందరి యొకర్తు తనపైపు
మాటి మాటికి మేను మరచి చూడ.

మనసులో నేదొ క్రొత్త సంబరము దోపతమవునగా నూతనోత్సాహ మును మదింప యువకులానందవార్ధి వెల్లువ్వ పోవ పౌషమాసాన సంక్రాంతిపడుచు వచ్చె.

వల్లీ గబుల్ దహందా వినోద కలనా పస్పృత చేతస్కులై
యుల్లాసమ్మున పిన్న పెద్ద లొకరై యుత్సాంగి సంక్రాంతి నా
దుల్లాంతించిరి శైశిరావిలావి; వాతోద్ధూత కీలావళీ
పుల్లాగ్ని ద్యుతి భోగి మంటలుగ మాపులా రేపు పాయమ్ముగాన్.

పెద్దన 'చతుర వచోనిధిత్వము' 2

శ్రీ పల్లా దుర్గయ్య M. A.

ఇట నొక చిన్న మాట.

వరూథినీ ప్రవరు లప్పటికి నొండొరులతో మాటాడి యెఱుఁగరు. పరస్పర పరిచయము కాలేదు. తర్వాత కొంతసేపటికి ప్రవరుఁడు తాను భూసురుఁడనని యామె కెఱిగించుకొనెను. కాని యతఁడెవ్వడో తెలియకముందే 'మహీసురాన్వయం బెక్కడఁ? యీ తనూవిభవ మెక్కడ?' యని యాలోచింపఁగలుగుట యను ప్రశ్న శేషమున్నది. కాని దీనికి సమాధానము లేకపోలేదు. తృతీయాశ్వాసమునందు గంధర్వుఁడు మాయాప్రవరుఁడుగా మారు సందర్భమున 'అద్దదండ్రనిలేట నవఘటించు లతాంతపట్టిఁ దీర్చిన గంగమట్టితోడ' నను సీసపాదములందు (మాయా) ప్రవరుని రూపమును వర్ణించుచు గీతమునందు 'కాంతి గనమొల్చు బ్రహ్మతేజంబుతోడఁ బ్రవరుడయ్యె వియచ్చర ప్రవరుఁ డపుడు' అని చెప్పెను. ఈ పద్యమునందు వర్ణింపఁబడినది వాస్తవ ప్రవరుని సహజమగు రూపరేఖా విన్యాసమే. కావున ప్రవరుని ముఖము బ్రహ్మతేజస్సంపన్నమై కాంతిగొన మొలుకబోయుచుండునని పెద్దన తెలిపియే యున్నాఁడు. ఈ కారణముచే నిచ్చిన వన్నె కాని ముఖవర్చస్సువలన 'మహీసురుడని' యూహించియు, నతని తనూవిభవాతిశయమున బ్రాహ్మణకులమున నిట్టివా రుందురా? (యని సందేహించెనని గ్రహింపవలెను). తన్నతఁడు పరిగ్రహించిన మసని బంటుగా గొనవచ్చునని భావించినది. కాని యింతకుఁ దాను కామించిన కాంతుఁడు తన్ను పరిగ్రహించునో లేదో యను శంకమాత్రము హృదయమును బాధించుచునే యుండెను. 'అకటా! నను వీవు పరిగ్రహింపు' అనుటయందే 'పరిగ్రహించుట' సందేహాస్పదముగా నున్నదని ధ్వనించుచున్నది కదా! ఇట్లు పరిపరి విధములఁ జింతించు నామె హృదయ మంతట మదనబాణ సమున్మర్దిత మైనది. చిత్తమునందు తత్తరపాటు కలిగినది. హృదయోత్కంఠవలన లజ్జ పెకెత్తినది. ఎంతసేపటికిని తన్నుఁ బల్కరింపక, చెదరక విభ్రాంతుఁడై విలోకించుచున్న యా బ్రాహ్మణునిఁ జూచి, యతఁడు తన్ను సమీపింప వెనుదీయుచున్నట్లు దలంచి చతురయగు వరూథిని తానపుడున్న పోకబోదియ క్రిందనుండి కదలి యంఘ్రికటకంబులు మ్రోయ నతని దాపునకింత యెడముగ నిల్చినది. ఇట్లు తన కౌఁగింత చేరువనే యడ్డముగ నిల్చి చిత్తరువుఁ జూపులతో దన్ను ఆసక్తితో

(వేదియో యతఁగనలంచినట్లు) సాభిలాషముగఁ జూచుచున్న వరూధినినిఁ జేరంబని పైజెప్పిన విధమున విశేషభ్రాంతి నొందినవాఁడై యీ క్రింది విధమునఁ బ్రశ్నించెను

"ఎవ్వతె వీవు భీతహరిణేక్షణ! యొంటి జరించె దోటలే
కివ్వన భూమి భూసురుఁడ నేఁ బ్రవరాఖ్యుఁడ ద్రోవదప్పితిన్
'క్రొవ్వన నిన్నగాగ్రమునకున్ జనుదెంచి పురంబుఁ జేర నిం
కెవ్విధిఁ గాంతుఁ దెల్పఁగదవే తెరువార్ది శుభంబు నీకగున్."

ఈ పద్యమునందలి ప్రవరుని ప్రశ్నము లించుక విచారణీయములు.

ఇందలి యెవ్వతె వీవు? భీతహరిణేక్షణ! ఒంటిజరించె దోటలేక, యివ్వన భూమిని! యను ప్రశ్నములనుగూర్చి యీ విధమున శంకించుట కవకాశము లేకపోలేదు. ప్రవరునకు గావలసినది దారికదా? అతఁడు పరస్త్రీ విముఖుఁడు గదా! అట్టివాఁడ నొంటిపాటుననున్న యొక పరవనిత నింతగఁ బ్రశ్నింపఁ గూడునా? ఇది యిట్లుండ 'భీతహరిణేక్షణ' యను సంబోధనమేమి? ఈ విషయము నుగూర్చి టీక యందిట్లు వ్రాయఁబడినది. "భీతహరిణేక్షణ యను సంబుద్ధి ప్రవరునివంటి నిష్కామినోట రాఁదగదని కొందఱందురు. సంబోధనౌచిత్యము తెనుఁగు కవులు దృష్టిలో నుంచిరనఁజాలము:" కాని యిది సరికాదు. కావున పెద్దన యంతటి సిద్ధహస్తుఁడు ప్రవరునినోట నట్టిమాటలు పలికించుటయం దాతని యభిప్రాయమేమైయుండునో, మఱియు ప్రవరుని చరిత్రమున కివి యెట్లు పోషకములగునో యనువిషయము లిట విచార్యములు. ఇట్టి శంకలకు దావున్నను నించుక సహృదయదృష్టితోఁ బరికించిన నివి కేవల మపోహలని తెలియును. ఈ పద్యమునుగూర్చి 'మనుచరిత్ర హృదయావిష్కరణము' నందు గొంత చర్చించి వ్రాయబడినది. అది యట జూడదగును.

ప్రవరుఁడు మొదట నట మునియాశ్రమ మనుకొనియుఁ బదంపడి జనావృత (కొందఱు జనులుండు) ప్రదేశమను నభిప్రాయముతో నచ్చటి కేగను. కాని యందు బ్రవేశించిచూడ నచ్చట మునులు లేరు. అది యాశ్రమము కాదు. తాను భావించినట్లట గొందఱు జనులుగాని లేరు. తానూహింపని విధమున నొక గొప్ప మేడయు, దానిముందొక తియ్యమావియు, దాని మూలమునారఁజియున్న సున్నపు తిన్నెయుఁ, దానిపై చల్లనిగాలికి నొంటిగాఁ గూర్చుండి యుంపుదకు కొత్త వీణవాయించు కమనీయగాత్రియొకర్తుక యతనికిఁ బ్రత్యక్షమయ్యెను.

అంత నతని హృదయంబున నితరపూర్వంబగు చిత్త విధమున వివిధములగు నూహ లుత్పత్తిల్లినవి. పాఱఁజూచి తన్నుఁ గాంచుక సహించియు కుసుమకాంతానికుంజ మధ్యమునుండి (మోహావిభ్రాంతిచే) తిరిగి వీక్షణముల నతనిపైనిడి నదేపనిగఁ జూచుచున్న యామెనుఁజూచి ప్రవరుఁడిట్లు ప్రశ్నించెను.

ఎవ్వతెవిపు? ఇట మునులుందురనుకొంటిని. కాని యిచటనున్న నీవెవ్వతెవు? ఎవ్వటిదానవు? ఆ సమయమున వరూథిని (అనిమిషయయ్యును మోహావిభ్రాంతివలనఁ గనురెప్పలు మాటిమాటికి నల్లార్చుచు, హృదయమునఁ బుట్టిన కోరికచే నగి వల్యముగల చూపులుఁగలిగి వనలతల దాపుననిలిచి చూచుచుండె నను...మను చరిత్రలో (మునుమున్ బ్రహ్మ... కొండు వల్యమునిదక్......మఱియు ...వ్వలం దొలఁగఁదోయుచు ...పయి విస్తరించు కన్నులంగన......మఱియు అనిమేషస్థితి మాన్పి ... పు......అను పద్యములు స్మరించు కొనవలసినవి). ప్రవరుని జూచిన మొదలు అనిమిష కాంతయగు వరూథిని చూపులయందు గలిగిన మార్పులన్నింటిని పెద్దన ప్రవరునినోట నతిరమ్యతముగా జారిన 'తెరవా రెవ్వతెవీవు' యను వాక్యసంబుద్ధిలో చెప్పివేసెను. అప్పుడామె నిజముగ భయము వడిన యాదు లేకిన నగుచుచుండుటఁ బ్రవరుఁడు దప్రయత్నముగ 'తెరవా రెక్షణ' యని సంబోధించెను. అంతేకాని ప్రవరునినోట వెడలిన యీ మాటలో శృంగారవాసన కిలసుకొనుటవలన ప్రవరుని లమునకేగాక పెద్దన కవిత్వమునకును గొప్ప మాపాదించినవారి మందము. మొదటినుండియుఁ బ్రతిపదమును గడుజాగ్రత్తతోఁ బ్రయోగించిన పెద్దన యిప్పట్టున మాత్ర మజాగ్రత్త వహించెనని యెట్లు చెప్పఁగలము? కావున నీ సంబోధము సందర్భమున నంతయు పొసఁగిన్నది యనిమిషభామిని చూపులలో మోహావిభ్రాంతిచే గలిగిన మార్పును (చాంచల్యమును) మన కెఱిఁగించుచున్నది, యీమె చూపులలోని యాంతర్యార్థమును గ్రహింపజాలని ముక్కోమునకుఁ దగు ప్రవరుని చరిత్రమునకు పోషకమై యుంచుచున్నది. కాకున్నఁ బూర్వపరిచిత కాక, నేను నూరునుఁ దెలియని చిత్తగపుఁ జూపుల కొత్తి జవరాలి నింకే విధముగ సంబోధింప వచ్చునో? దుర్మోహ్యముకదా! ఇక 'నొంటి జరించెదో టలేకివ్వనభూమిని' యనుదానిని గమనింపవలసి యున్నది. ఇది వనభూమికదా! వెంట నెవ్వరును లేక యిట్లొంటిగా నుంటివేల? యని యిట్లు విభ్రాంతిని బట్టజాలక యడిగిన ప్రశ్నయుకాని, యామె యెవ్వతెయో! యట్లు జవరాలయ్యు నయ్యారణ్యమున నొంటిగా నుంటకు కారణమేమో యను విషయముల నవిస్తరముగఁ దెలియఁ

గోరికొని, మహాప్రయోజనముగా నొసంగినది కాదు. అతని కట్టు తెలియగా వరైనను కనిపోయలమారేదు. అంతటి ... లేదు. సుస్వాగతమ్ము ... దాటినది. చెలిమికిని సుస్వాగతమును చేసి యాతిథ్యమిందిరా. ఒకవంక గోలఁ నమయమునందు ... 'చెలిమిచేసి...... ... చేసి యాతిథ్యమించె జనని జనకుల్ కనువృష్టి ... సోలుచు...... నెదురుచూచుచు నందురు' మరొకవంక వృద్ధ జననీజనకుల విచారము! (వచ్చిన యతిథిని సిద్ధపురుషుని తాన సంతుష్టుని చేసెనని మాత్రము చెప్పఁబడినది. కాని ప్రవరాదులు ... జరిపినట్లు పెద్దన చెప్పలేదు) ఇన్ని విచారములతో నిండిన ప్రవరుని హృదయము సమాధాని వృత్తాంతమును విచారించుటకు దావకాశ మెక్కడిది? కిమ్మట తన్నుఁ దెలిసికొను వాఁడై, నేను భూసురుఁడను, ప్రవరుఁడను పేరుగలవాఁడను, ఇన్న గ్రామమునకు నొచ్చిన్న జనుదెంచి తోవదప్పితిని, స్వస్థానము జేరు తెరువు గానక చెప్పగదవే తెరువెద్ది? నీకు శుభమగున్' అని దారిచూపుటకింతిగా ప్రశ్నించెను. ఇరట విచారింపవలసినదేమన నావంటివాని వరూథినికేమి పనితో ఆలోచింపవలసినది ప్రశ్నింపలేదుకదా! ఇట్టిచోట ప్రవరుఁడు 'భూసురుఁడ, నీ ప్రవరాఖ్యుఁడ' నని యేల తెలుపుకొనెను? ఇది విచార్యము.

ప్రవరుఁడు 'నేను భూసురుఁడ'నని ముందుగా చెప్పెను. అది కారణ మేమనఁ బ్రాహ్మణుఁడు ఇతరకార్య మొనరించుట పుణ్యమని తలచెను. (ఇది స్వార్థ చితమును సంభవమునకుఁ బూర్వకాలమున ఈ భావము పెద్దననాటికిఁగూడ చెక్కు చెదరలేదనుట సత్యమే) కావున భూసురుఁడనని చెప్పి దారిజూపి (అనగా గృహముజేరు మార్గము (ఉపాయము)ను దెలిపి తనకు సహాయ యుపకారము సేయుమని గట్టినమ్మకముతో 'నేను భూసురుఁడ'నని తెలుపుకొనెను. రూపము చేతను బ్రహ్మవర్చస్సువలనను ప్రవరుఁడు బ్రాహ్మణుఁడు కావోపునను తలంపు వరూథినికి మొదటనె కలిగినను 'మహానుభావుఁడయిం డెక్కడివాఁడో? యీతని విభవమెక్కడిది? యను సందేహమున మునిఁగియుండెను. ప్రవరుఁడిట్లు చెప్పుటచే నతఁడు దేవుఁడు కాక భూదేవుఁడే యను నిశ్చయ మామెకు కలిగి సందేహనివృత్తి యగుటయును దీని ప్రయోజనము. ఇంతటితో నాగక 'నే ప్రవరాఖ్యుఁడ' ననెను. ఇందలి విశేషమేమో పరికింతము. ప్రవరుఁడు సామాన్య విప్రునివంటివాఁడు కాక వివిధాధ్వరాచరణముల తత్కర్మ దీక్షావరతంత్రుఁడై కడుఁ బ్రసిద్ధిగాంచెను. అరుణాస్పద పట్టణమునందే గాక యార్యావర్తమందంతటను నతని పేరు కీర్తులు వ్యాపించి యుంటను దూరపుమేరల కరిగెను. వింధ్యాచల, హిమాచల, మధ్యప్రదేశముల నానాడు

ప్రవరునిపేరు వినియుండనివారు లేరనియే చెప్పవచ్చును. ఇందుకు

శీలంబున్ కులమున్ శమంబు దమముం జెల్వంపు లేప్రాయముం
బోలం జూచి యితండ పాత్రుడని యేభూపాలుడీ వచ్చినన్
సాలగ్రామము మున్నుగాఁగొనఁడు....................

అను పద్యమే తార్కాణము. ఇందలి ఏభూపాలుడీ వచ్చినన్ అనునది గమనింపఁ దగినది. ఒకదేశ యొకకాలమున నేక నాయకత్వమే చెల్లుననుట లోకవిదితము. ఇట్టిచో డ 'ఏ భూపాలు'డీ వచ్చినను ప్రవరుఁడు దానము ప్రతిగ్రహింపడను దానియర్థమేమి? దేశదేశములనుండివచ్చిన విప్రులు (అతిథులు అభ్యాగతులు) ప్రవరునింట గోదావరి సత్కారముల సత్యనంతుష్టులై, తమతోఁగూడ తామరుగు యోగ్యతను తమతమ దేశములకును ప్రవరుని పేరుకీర్తులను మోసికొనిపోవువారు. ఆ కారణమున దేశదేశముల భూపాలురు ప్రవరుని గుణశీలాదులను బలువుర నోట్ల గొప్పగావిని, యితర విప్రులతో నతని బోల్చిచూచి, యందఱలోన నతండ (ప్రవరుడే) పాత్రుఁడని దానాదు లీవచ్చెడివారు. పనను ప్రవరుఁడు మాత్రమే భూపాలుఁడీవచ్చినను గ్రహించువాడు కాఁడు. కాబట్టి నాడు ప్రవరుని పేరైన నెఱుంగనివారలే దేశమునను లేకుండిరనుట స్పష్టము. 'గొంటుదనం' జెఱుంగని తన యమాయక భూసురుఁడు తన రొదుటనున్న యామె (వరూథిని) కూడ నొకవేళ తనపేరు నెఱిఁగియుండునేమో యని యూహించి, యట్లెఱిఁగియే యుండిన దానే యా ప్రవరుఁడనివిని తప్పక నొకదారి జూపునను నాసతో 'నేను ప్రవరాఖ్యుఁడ' (ను ఫలానివాఁడనని, తెలిసినవారికి మనము జ్ఞాపకము చేయునట్లు)నని తెలుపుకొన్నట్లు మనము గ్రహించుట సమంజసము. అపత్కాల మున తను గొప్పచెప్పుకొనుట ఆత్మస్తుతి కాజాలదు.

'కాల్పువ్వన నిన్నగాఁగ్రమునకున్ జను దెంచి'......యనుటచేఁ బాదలేపము కలదుకదా! యను మదమునఁ దాను గావించిన తెలివితక్కువపనికై వ్యాదయి మునఁ దనకుఁ గలిగిన పశ్చాత్తాపమును మఱియు నప్పటి తన దీనావస్థను దెలుపు కొనినవాఁడయ్యెను. 'ఎక్కడి యరుణాస్పదపురి? మెక్కడి తుహినాద్రి? కాల్పివ్వయే రాఁదగునే!' అను నితకుఁ బూర్వపుఁ బ్రవరునిమాటలు నీ యర్థమునే తేటపఱచుచున్నవికదా! 'తెల్పగదవే తెరువెద్ది? యనుదానిని 'దెరువెద్ది తెల్ప గదవే!' యనియు, వే = వేగముగ, తెల్పగదె యనియును విడదీయ వచ్చును. ఈ రెండవ యర్థము వలన తన్నధికాసక్తితోఁ జూచు నామె 'దారి దెలుపక జాగుసేయునేమో' యను భయ మాతని మదిఁ గలిగినట్లును, దానెంతమాత్రము

కాలవిలంబనమును గూడ సహింపఁజాలని యవస్థయందున్నట్లును దన్నూఁగలయునఁ దన కర్పట మంట కొంతమాత్రమును వీలు లేదను విషయములను వరూధినికి సూచించినట్లును గ్రహింపవలెను. బ్రాహ్మణుఁడు కావునఁ దిమ్మట వాని దారి జూపితివేని నీకు 'శుభము'నని యాశీర్వదించినాఁడు.

ఇవ్విధమునఁ బ్రవరుఁడు తన్నుఁగూర్చి ప్రశ్నించుటకును వరూధిని తాను ప్రథమ దర్శనముననే యతని యందెట్లాసక్తయయ్యెనో యట్లే యతఁడును దనయం దాసక్తుఁడయియుండుననియు (తాను జవరాలును, సౌందర్యవతియు, నేకాంతముననుండి యువతియగుటచు చేష్టాదులవలన మోహము జూపుచున్నది కావున) నందువలననే తన్నుఁజూచి యంతగా బ్రశ్నించెననియు లోలోన సంతసించెను. కాని వెంటనే 'తోవఁదప్పితివి. పురంబు జేర నింకెవ్విధిగాంతు. తెల్పఁగదవే తెరువెద్ది? యనుమాట అతనినోటఁ బయటఁబడినంతనే యామెగుండె గుభేలుమనినది. ఆశాలతలు హఠాత్తుగాఁ దెగిపోయినవి. తానంతగఁ గామించిన యువకుఁడు వెంటనే తన్నువిడిచి తనపురమున కేగుటకై యుబలాటము పడుచుండెననియు, దారి దెలియకపోవుటవలన నచ్చటికి వచ్చియుండెననియు, దారి దెలిసినయెడల నొక్క క్షణమేని యుండువాఁడు కాఁడనియు వాస్తవమును గ్రహించి లోలోనఁ జింతించెను. కాని 'నీ వెవ్వతెవు? ఎల నొంటిగఁ నుంటివి? నేను భూసురుఁడను. ప్రవరాఖ్యుఁడను. తోవఁదప్పితినను ప్రశ్నాపరంపర వలన చతురయగు వరూధిని ప్రవరుని హృదయమును గ్రహించితి ననుకొనెను. పాపము! ప్రవరుని వైరాగ్య మెన్నిపుటములు దేరి పరిపక్వమొందెనదో వరూధిని యూహింపఁ జాలదయ్యెను. కావున "నాంటిపాటునం గంటికిం బ్రియుఁడై తంగేటి జంటి చెందంబునం గొంటుదనం బెఱుఁగక కులంగటనున్న యమ్మహీసురవర కుమారు కారుణ్య మార్గంబులం జేసి తన యైశ్వర్యంబు మెఱయుగలుగునని" మనంబున ధైర్యము వహించి యిట్లాంతర్గతమున వితర్కించుకొనెను. ఏమీ! యితఁడు దారియని తత్తరపడుచున్నాఁడుకదా! నిలిచి నాయభిమత మీడేర్పనా? లావణ్య రాశినగు నన్నుఁగాదని తోసిపోఁగలడా? పోనిచ్చిన నేను బోనిత్తునా! బ్రతిమాలియో, బలవంతియో నా కోరిక నీడేర్చుకొనకుండునా! ఇతఁడు దారియె ఱుఁగఁడుగదా! ఎట్లుపోఁగలఁడు? అను మొదలుగాఁగల విధమునఁ గుప్పలుగ ముప్పతిల్లు పరస్పర విరుద్ధ భావపరంపర నణచిపెట్టి రొట్టకొలఁది హృదయమును బదిలపఱచుకొని "పాంథుఁడా! దారికొఱకు తహతహ లాడుచున్నావు! ఎట్లు పోఁగలవో చూచెదను" అని లోలోనఁ దలపోసి సెలవిచ్చెను నట్లాకసర్పు

నవ్వినది. వరూధిని యిట్లేల నవ్వినది? ప్రౌఢ నిర్భరవయః పరిపాక సూచకమును, తనన్యకన్యాసామాన్యలావణ్యరేఖాద్యోతకమగు నొక్క చిఱునవ్వు విసరుతో గొంటుపనం జెఱుంగని ప్రవరుని హృదయసర్వస్వమును హరింప నెంచినది. ననవిల్తు శాస్త్రతంత్రమినుకులు వెన్నతో నభ్యసించిన జాణ కావున నొంటిపాటున దన [illegible] దారిదప్పిపడిన సాధువిప్రుండు తన సమక్షమునుండి తప్పించుకొని యిట్లను బోంజాలడనునట్లు బింకంపు పంతంబు వెలయ నవ్వినది. ఆ సెలవివాఱ నవ్విన నవ్వులోని రహస్యమిట్టిది! కాకున్న యానవ్వున కర్థము లేక కామోద్రేకమున నొడలెఱుంగక నవ్విన వెకిలినవ్వు మాత్రమనియే చెప్పవలసి వచ్చును కదా! కాని వరూధిని యంత వెలకాదని మన మెఱుంగుదుము. ప్రవరునికి మాత్రము ఆ నవ్వులోని మర్మము గోచరించినది కాదు.

అల్లసానివాని 'యల్లిక జిగిబిగి' సమకాలికుల మెప్పువడసినది. 'చతుర వచోనిధి'యని రాయలతనిని సంతుసభలో గొండాడెను. మనుచరిత్ర కవిత్వమునకు ప్రవర వరూధినుల కథాంశము నాయకమణి. అందు వీరియువురి ప్రథమ సంభాషణావసరమున పెద్దన కూర్చిన 'ఎవ్వతె వీవు భీతహరిణేక్షణ!' 'ఇంతలు కన్నులుండ తెరువెవ్వరి వేడెదు భూసురేంద్ర!' అను ప్రవర వరూధినుల ప్రశ్నోత్తర రూపకములగు రెండు పద్యములును జీవమణులు. సాహిత్యము (కవిత్వము) ఆలోచనామృతము కదా! ఆలోచించుకొలదిని వీనియందమృత ధారలవంటి యర్థస్వారస్యము లూరుచునే యుండును! వీనినిగూర్చి యెంతేని వ్రాయవచ్చును. 'హృద్య తద్వ్యంగ్యయు [illegible] లూహ తెలియుంగల లేఖక పాఠకోత్తముల్ [illegible]కినగాని యోకకృతుల్ రచియింపశక్యమే'' యని పెద్దన చెప్పుటచే, తెలియుంగలిగిన కొలందిని యూహ [illegible] రీతిని కృతులు రచించుటయే పెద్దన యభిప్రాయమనియు, మనుచరిత్రమును దానారీతినే రచించి యుండెననియు మనము గ్రహింపవచ్చును. విస్తరభీతిచే విరమింపక యోపికగల పాఠకోత్తములుందురను నమ్మకమున 'ఎవ్వతెవీ'వను పద్యమునందలి నరసార్థ విశేషముల గొన్నింటిని క్లుప్తముగఁ దెలుప సాహసింతును.

ఈ పద్యము పైకిజూడ శబ్దసమాసాడంబరములేక సామాన్యముగ గనబడుచున్నను రచనాశిల్ప మింతింతని కలదు. విన నిది 'యద్దములోని లిబ్బివలె' గూఢతయు స్పష్టతయుగలిగి యలరారుచుచున్నది. ఈ పద్యమువలన ప్రవరుని ప్రయోజనము నెఱవేరుటయే కాక వరూధినికిం గూడ నిష్టార్థసిద్ధి గలుగుచున్నది. ముందు ప్రవరుని దృష్టితో బరికించి పిదప వరూధినికి దీనస్ఫురించు నర్థముల గనుగొందుముగాక!

ఒంటి చరించెదో టలేకివ్వన భామిని౯ = ఈ యరణ్యము మగవాఁడనగు నాకే గొంతభయము కలిగించుచున్నది. ఇందొంటిదానవయ్యును నిర్భయముగ సంచరించు నీ వెవ్వతెవు! భూసురుఁడ నే బ్రవరాఖ్యుఁడను దానిని భూసురుడన్ + ఏన్, అనియు భూసురుడన్ + ఏ, అనియును విడదీయవచ్చును. ఇందు రెండవదగు 'ఏవార్థము'న నేను భూసురుఁడనే (సుమా) మఱి యెవ్వఁడనుకాను, కావున భీతహరిణేక్షణములఁబోలక నిర్భయముగ నుండవచ్చునని విశేషార్థము. ప్రవరాఖ్యుఁడనన నీవు నాపేరు వినియేయుందువు. నేనే ఆ ప్రవరుఁడనని తెలుపుకొనుట. ప్రవరునిపేరు విననివారలతని గుణగణముల నెఱుఁగుదురనుట స్పష్టము. ఈ యర్థమున వరూథిని ముఖచేష్టాదికమువలన నామె తనయందాసక్తయయ్యెనని ప్రవరుఁడు గ్రహించెనని యూహగునది. ప్రవరుఁడు పరస్త్రీవిముఖుఁడే కాని లోకవాసన లెఱుఁగని యరసిక బ్రహ్మచారి కాఁడుగదా! కూఁకటుల్ గొలిచి చేసినకూరిమి సోమిదమ్మ యిల్లాలుగా ధర్మదాంపత్యమును నెఱపుచున్న వాఁడే. కావున భూసురుఁడనే బ్రవరుఁడ ననుటచే 'వ్రతులై దినములు గడపెడు విప్రులఁ గామింపఁజన'దని తెలిపినట్లయ్యెను. దీనిచే దాను కామింపఁదగినవాఁడు కాఁడనియు దారిచెప్పి త్వరగా (అగ్నిహోత్రాది నియమభంగము కలుగకుండ) నిల్లుచేర్పఁదగినవాడనియు సూచన. ఇఁక 'త్రోవదప్పితిన్, క్రొవ్వున నిన్నగాగ్రమునకుం జనుదెంచి, పురంబుఁజేర నింకెవ్విధిఁగాంతు, తెల్పఁగదవే తెఱవ యొద్ది?' యనునది సామాన్య విభజనము. దీనికి టీకయందు "మదముచే నీకొండకొమ్మున కరుగుదెంచి మార్గము తొలంగిన వాఁడనైతిని. ఇఁకమీఁద అరుణాస్పద పురము చేరుటకు ఏవిధమున (ఉపాయమును) కనుగొందును. నేఁ బోవలసిన మార్గమేదో తెల్పఁగదవే" యని యర్థము వ్రాయబడియున్నది. కాని యిందింతకంటెను విశేషార్థములు కలవు. 'త్రోవఁదప్పితిన్' అనుదానికి మార్గము తొలంగినవాఁడనైతినని ప్రవరుఁడు పల్కుట కతఁడు త్రోవననుసరించి వచ్చెనగదా! యట్లనుట పొసగునా? కావున నీ వాక్యము నీ క్రిందివిధమున విడదీయనగును. త్రోవన్ + తప్పి + తిన్ క్రొవ్వునన్ + ఇన్నగాగ్రమునకున్ + చనుదెంచి, + పురంబున్ + చేరన్ అని.

ఇట త్రోవదప్పియనగా వైదిక కర్మానుష్ఠానపరులగు నిత్యాగ్నిహోత్రుల కుచితమగు త్రోవదప్పి = మార్గమును (ఆచారమును) విడిచి యని యర్థము. ఏలన నియమపరులగువారికి తీర్థయాత్రాభిగమనాదులు నిషేధములు. వైదికానుష్ఠానాది నియమములు గృహము విడిచినవారికి సక్రమముగా కొనసాగకుండుటయే యిందుకు

పోకుదు. ఇదిగాక 'తోవదప్పి' యనగా (పసరు సహాయమున) సాధారణముగాఁ ప్రయాణము చేయవలసిన భూమార్గమునువిడిచి వ్యోమమార్గమున పయనించి యని యర్థము. తిన్గొన్రెవ్వనన్ = తిను + కొన్రెవ్వ, ఉత్వము లోపింపఁగా 'తిన్గొన్రెవ్వ' అను రూప మేర్పడు తిండి మదముచేత అనగా కుడిచి కూర్చుండ లేక యీ బెడద దెచ్చికొంటినని పశ్చాత్తాపమును దెలుపుట. ఇన్నగాగ్రమునకున్ జనుదెంచి = ఈ పర్వత శిఖరమునకువచ్చి, 'నగ' శబ్ద సారస్యమిట గమనింపఁదగినది. పోరాని యీ కొండకొనకుఁబోయి, నగాగ్రమునకు, అను నిందలి 'యగ్ర' శబ్దము సాభిప్రాయ ప్రయుక్తము. నగాగ్రము కావుననే హిమాచ్ఛాదితమై యుండుట నీహారవారిఁ దొరసి పాదలేపము కరగిపోయెను. నగాగ్రముపై సూర్యరశ్మి బాగుగాసోకుచుండుటచేత మంచు ద్రవించుచుండును. నగప్రాంతములకు వచ్చినను నీ ప్రమాదము ప్రవరునకు గలుగకుండెడిది. పాదలేపము కలవారు పోరాని నగాగ్రమునకు బోవుటచేతనే పాదలేపము కరిగి పోయెనని విచారమును సూచించెను. ఇంతేకాక పాదలేపన సహాయమున నాకాశ మార్గమున వచ్చినవాఁడగుటచే నూరికిగా నగాగ్రమున దిగవలసి వచ్చెననియుక్ష్వని పురంబున్ జేరన్ = అనగా పసరుపాదములకు పట్టించుకొని నగాగ్రమున వ్రాలి. తిరుగఁజేరఁ బాదలేపము కరిగిపోవుటవలన వచ్చినవిధమున తిరిగి మా పట్టణము చేరనైతినని చెప్పుట. ఇట్లు సాధన విహీనుఁడై మా పట్టణము చేరఁజాలక యిట చిక్కుపడితినని తన కష్టము వెల్లడించెను. ఇఁకెవ్వనిన్ గాంతున్ తెల్పఁగదవే? = ఇఁకమీఁద, ఎవ్వనిన్ = ఎవరిని, కాంతును? పొందగలను? ఈ దుర్గమారణ్యమున నాగతి యింకేమి కాఁగలదు? ఎట్టి దుర్గతికి లోనుకాఁగలనో కదా! నిత్యకర్మానుష్ఠానాది నియమములెట్లు నిర్వర్తింపఁగలను? కర్మహానిచే ధర్మహాని కలుగును. ధర్మహానిచే తురీయ పురుషార్థమునకు గొట్టువచ్చును. వృద్ధులగు తలిదండ్రు లేమగుదురు? ఇల్లాలేమైపోవును. శిష్యులగతియేమి? అతిథి సంతర్పణములు, అగ్నులు నేమైపోవును? గృహమునకేగి నిత్యకర్మానుష్ఠాన నియమము పాటించు మార్గము లేక, పుణ్యతీర్థాది సందర్శన మొనరించియేని పుణ్యమార్జించుటకు పాదలేపన దివ్యౌషధమును లేక యిట్లు రెంటంజెడిన నేనింకెవ్వని గాంతునో నీవే తెల్పఁగదవే? ఇట్లు కార్యహానివలన మతిచెడియున్న నాకేమియుఁ దోచుటలేదు. ఈ యరణ్యమునందుండి యిచటి విషయములు తెలిసినదానవు గావున నీవే తెల్పఁగదవని యడుగుట. తెల్పఁగదవె యనుదానిని తెరువెద్ది యనుదానితోఁ గూడ నన్వయించవచ్చును. తెల్పఁగదవే తెరువెద్ది? తెరువు అనగా తెఱువు లేక

ఉపాయమని యర్థము. దారియని కాదు. ఒకవేళ వరూథిని దారిజూపినను ప్రవరుఁడు సాయంకాలములోపల తన యూరికెట్లు పోగలడను నాక్షేపణ మొకటిగలదు. కాని యీ యాక్షేపణము తెరువెద్ది? అనగా దారియేది యని యర్థము చేయుటచే కలిగినది. కావున దీనికి మార్గమనగా 'ఉపాయ'మని యర్థము చెప్పుకొన్న నీబాధకముండదు. ఈ యరణ్యమున నున్నదానవు కావున నిందు దివ్యశక్తిసంపన్నులగు మునులకావచ్చి నాకొకమార్గము జూపింపుమని కోరుట. వరూథిని యట్టి శక్తిలేమియుని ప్రవరుని కప్పటికి తెలియదు. తెలిసినపిదప నతఁడు 'మానిని మీ మహాత్మ్యములు దివ్యములు ఎఱిఁగితేని నగరమార్గము జూపి పుణ్యమున బోవమ్ము' అని స్పష్టముగా నడిగెను. అట్లుకాకున్న 'పురంబు తెరు వింకెవ్విధిగాంతు తెల్పఁగదవే తెరువెద్ది?' యని యడిగియుండడు. పురమని నంత మాత్రమున వరూథిని యేపురమునకు దారిజూపఁగలదు? అరుణాస్పదపురమని చెప్పలేదుకదా! కావున 'తోవదప్పి[illegible] కొల్లపువనన్', అనుదానిలోని 'త్రోవ'కు గాని 'తెరువెద్ది?' అను ప్రశ్నలోని 'తెరువు' శబ్దమునకుగాని దారియను సామాన్యార్థమును గ్రహించుటకంటె పైన చెప్పఁబడిన విధమున గ్రహించు టయే సమంజసమును సరసమునని తలఁచెదను. ఇఁక 'తెల్పఁగదవే తెరువెద్ది శుభంబు నీకగున్' అను వాక్యమును తెల్పఁగదవే + తెరువెద్ది? + శుభంబు + నీకు + అగున్ అని, తెల్పఁగద + వే = (వేగముగా), తెరువెద్ది + శుభంబు + నీకు + అగున్ అనియు, తెల్పఁగదవే తెరువు + ఎద్ది శుభంబు + నీకు + అగున్ = అనగా దారిఁదెలిపితివేని నీకేది శుభమో యది సిద్ధించునటు లాశీర్వదింతునని భావము. మఱియు ఎద్ది శుభంబు నీకు + అగున్ = అనఁగా నాకు దారిఁదెలిపితి వేని యేదినీకు శుభమో యదియగునని యాశీర్వదించుచున్నాఁడు. ఇట్టిది రెండువైపులాగిన నావైపునకె మొగ్గుచుండవలెసాగి యనేక మనోహరార్థము లొసగు నట్లు ప్రతిభావంతముగా రచింపఁబడినది. ఇఁక నీ పద్యమే వరూథినికి నిరాశ కంటె నాశనే యెక్కువగఁ గలిగించి యుత్సాహముతో నర్మగర్భముగా 'ఇంతలు కన్నులుండ తెరువెవ్వరి వేడెదవ'ని పల్కరించుట కామెను పురికొల్పి నది. ఆశయే లేకున్న సంభాషణములకుఁ దావెక్కడిది?

ఇఁక నీ పద్యము ప్రవరుని గామించి [illegible] వరూథిని హృదయ ముతోఁ [illegible] వింటము!

ఎవ్వతెవీవు? అను ప్రశ్నవిని ప్రవరుఁడు తన వృత్తాంతము దెలిసికొనఁ గోరుచున్నాఁడనియు, భీతహరిణేక్షణ! యను పిలుపుచే నతఁడు తనసౌందర్యము

నభినందించెననియు, ఒంటి చరించెదోటలేక యివ్వనభూమిన్? ఈ యరణ్యమున భయములేక యొంటరిగా తిరుగుచున్నావేమి? యనుటచే జవరాలగు కానరణ్యమున నొంటిగా నుండినచో నామె తప్పక భీతినొందియుండుననియు, నా సమయమున నామె విలాసముగా వీణవాయించుచుండుట చూచినవాఁడగుట నామె సంతోషముగను నిర్భయముగను నుండెనని గ్రహించెననియు; నట్లు నిర్భయముగా నుండుటకు నామెకట (భవనమునందే) తోడుండవలెనని యూహించి యందలి సత్యమును దెలియఁగోరి, 'ఈ యరణ్యమున నింత నిర్భయముగా నుండుటకు నీ కెవరైనా తోడుగా నెటనేని సమీపమున గలరా? లేక నిజముగనే యొంటిగా నుంటివా? యని ప్రశ్నించెనని యూహించెను. త్రోవదప్పితిన్......పురంబు జేరనింకెవ్విధిన్ = పొగరున నీ హిమాలయ శిఖరమునకువచ్చి దారితప్పితిని. (కావున) నింకే విధమునఁగూడ పురంబుజేరన్ అనగా మా పట్టణము చేరజాలను. కావున నికమీఁద నీవిందే యుండవలసినవాఁడనైతినని తెలిపెననుకొనెను. కాంతుఁ దెల్పఁగదవే? యనఁగా కాంతుఁడు = మనోహరుఁడు లేదా నీ భర్తనుగూర్చి తెలుపుము? అనగా జవరాలివి కదా! వివాహితవా? కన్యవా? వివాహితవే యైన నీ కాంతునిగూర్చి తెల్పుము? అనగా నతఁడిప్పుడిం దున్నాఁడా? లేదా? యను విషయము నాకుఁ జెప్పుమని ప్రవరుఁ డడిగినట్లూహించి సంభాషించెను. తెరువెద్ది శుభంబు నీకగున్ అనగా ఏమార్గము నీకు శోభనకరమో అట్లేయగును. అనగా నీ శుభమును గోరి నడచుకొందునని అనగా నీ యిష్టానుసారముగ వర్తింతునని సూచించెననుకొనెను.

ఇందే యింకొక సారస్యము. త్రోవదప్పితిన్......పురంబు జేర నింకెవ్విధిన్ గాంతు తెల్పఁగదవే తెరువెద్ది? అనుదానిలో 'పుర' శబ్దమునకు 'అగారే నగరే పురం' అని యమరము. పట్టణము, శరీరము, ఇల్లు, మేడ యని నిఘంటువు. కావున ప్రవరుఁడు 'అరుణాస్పదపుర'మని పుర నామమును జెప్పక 'పురంబు జేర నింకెవ్విధిగాంతు'నని మాత్రమే యనుటచేత నిట పురమునకు 'పట్టణ'మను నర్థముకంటె 'ఇల్లు, మేడ' యను నర్థములు మిక్కిలి సమంజసములు. ఏలన వరూథినియు నామె గారుడోత్కీర్ణ భవనమును ప్రవరుని కన్నులకు నా సమయమున నగపడుచుండెను. కావున 'నీ మేడలోనికి నాకు ప్రవేశముగల్గు మార్గమును దెల్పుమని' తన్నతఁడడిగెననియు నట్లు దెల్పితివేని నీకు శుభము అనగా శోభనము కాగలదనియు నతని యుద్దేశమనియు వరూథిని యర్థము చేసికొని మనసున మిక్కిలి యానందించెనని యర్థము చెప్పుటయు సుకరము. ఇక నొకమాట.

పురమనగా 'ఇంటి' కర్థమగునేని దానికి ప్రవరుని యిల్లని యేల గ్రహింపరాదు? లేదా ప్రవరుఁడు తనయిల్లు తానుజేరు నుపాయము నడిగెనని యేల చెప్పరాదనిన నట్లుచెప్పుట పొసఁగదు. కారణమేమనఁ? 'కొత్రొవ్వున నిన్నగాగ్రమునకుం జనుదెంచి త్రోవదప్పితినని ముందుగా తెలిపి, పిమ్మట పురముజేరుమార్గము నడిగెనుగాన త్రోవఁదప్పినవాఁడుగాన తన పురమును ప్రవరుఁడు చేరఁజాలఁడు కావునను, వరూథినియు నతనిపురమేదో? దాని దారియేదో యెఱుఁగదు కావునను, నన్నిటి కన్న ముఖ్యముగా మనమిట ప్రవరునిమాటలను వరూథిని హృదయముతో నర్థము కావించుకొన యత్నించుచుండుటవలనను, వరూథినిమేడ ప్రవరుని యింటివలె నెచ్చటనో పరోక్షమునముండక సమీపమున ప్రత్యక్షముగ గోచరించు చుండుటచేత మఱియు ప్రవరుడు ఒడలియుండివాఁడై దూరమునడిచిపోవు స్థితిలో లేడని వరూథిని భావించి 'కుందనమువంటిమేను మధ్యందినాతపోష్మహతి గందె వడదాకె నాళ్ళవాలుకు। వదనమున స్వేదపూరంబు పొడమసేసె। బడలికలు వాసె దను' మని తర్వాతఁ బ్రార్థించి యుండుటచేతను, 'పుర' శబ్దమునకు వరూథిని మేడయనియే యర్థమగుట స్పష్టము. పైగా ప్రవరునకి నింటిదారి దెల్పి పంపుట వరూథినికెట్లును శుభము కాకుండుటయు, నతనిని దనమేడలో నిలుపు కొనుటయే యామెకు శుభకరమగుటయు పై యభిప్రాయమునకే పుష్టియొనఁగు చున్నదికదా! ఒకమాట. ప్రవరుఁడు 'నేను భూసురుఁడ'నని తెల్పుట వరూథిని వర్ణచతుష్టయములో నేవర్ణమునకు జెందనదైనను దనకు భోగార్హుఁడే యని సూచించుటకేయని వరూథిని గ్రహించెనను నర్థమునకు దావొసఁగుచున్నది. ఇంతకు సారాంశమేమన పై పద్యమునఁదలి ప్రశ్నపరంపరవలన (ప్రవరుని యుద్దేశము పూర్తిగా వేఱైనను) ప్రవరుఁడు కాముకుఁడనియు, తన కతనియందు వలెనె యతనికిఁ దనయందును మోహము జనించెననియు, గావుననే యన్నివిధ ములనడుగుచు దన (వరూథిని) యింగితమును దెలియఁగోరి చివరకు 'సిద్ధి శుభంబు నీకగునె?' అని కోరితవాఁడగుటచేతను దన వృత్తాంతాభిలాషముల నెఱుఁగనివాఁడు కాబట్టియు సూటిగా 'నడుగ' జంకి చతురములగు మర్మనర్మో క్తుల నట్లు పలికెననియు వరూథిని పొరపడుటకు నవకాశము కలదు! పైకొంత లోపయుక్తముగా నగపడుచున్నను నైపదజాలమును వరూథినికి నాశాభంగము కలుగకుండునట్లు సాభిప్రాయముగా ప్రయోగించి ప్రవరుని తొలి సప్రశ్నక సంభాషణమున నర్మోక్తిని భాసింపజేసిన పెద్దన ప్రతిభకు జోతలు.

క వి త

"మధూకవనం"

శ్రీ బెళ్లూరి శ్రీనివాసమూర్తి

౧

ఇప్పపువ్వుల నేరేదానా
గొప్పకమ్మల యందపుదానా
    ఏ పల్లీసీమలలో - పూచెనో నీసౌందర్యం
    అజ్ఞాతపు కుసుమంగా - అణగెను ధాత్రీధూళుల ।
గొప్పకమ్మల యందపుదానా.

౨

ఏ శారదశర్వరిలో - రాశిపడిన నీ సుగుణం
వెన్నెలలో వెన్నెలగా - కన్నులకే యగపడదో,
గగన వనీ విహారంలో—
    ఇప్పపువ్వుల నేరేదానా.

౩

పేదకాపురపు పూరిపాకలో
విరిసిన నీ విజ్ఞానం—
కాలనివికల లోకాలమారగా
  కవిపలికిన గీతంలో - కమ్మని సంగీతంలో
  కళగట్టే చిత్రంలో - కమనీయపు శిల్పంలో
  అత్యున్నత మార్గంలో - ఆరాధన యోగ్యంగా
  అద్భుత పరమార్థంగా - ఆవిష్కృతమవుతుందో ।
    ఇప్పపువ్వుల నేరేదానా
    గొప్పకమ్మల యందపుదానా.

గేయనాటిక

ప్రేమయోగిని

శ్రీ వేముగంటి నరసింహాచార్యులు

పాత్రలు: 1. పద్మిని. 2. ఉషోబాల. 3. తమ్మి. 4. దినరాజు.

పద్మిని

లెమ్మ! నా గారాబుతల్లి!
లేలెమ్మ! నగధాల వల్లి!
మేల్కొమ్మ! తమ్మివిరి!
మధుర మకరందఝరి!
మల్లెతీగలు పూల
విల్లుకురిసిన రీతి
గొల్లుకేరెడు చేరి
చల్లజేసిన దాతి
తూరుపున తెలవారె
కారుచీకటి తీరె
వసివాడి తారకా
పసరమ్ము తలవాల్చె
దెసలన్ని వెలిపట్టు
వసనమ్ములను దాల్చె.
నిదురలేచినవారు
కొదమ తుమ్మెదలేదు
గళమెత్తి మధుర మం
గళ గీతములఁబాడు.
వచ్చియున్నది ఉషో
బాల, స్నేహితురాలు
వెలిగిపోయెడు పైడి
చేటతో ముత్యాలు
మేల్కొనుము తమ్మివిరి!
మధుర మకరందఝరి!

ఉషోబాల

ఏమే! నా తమ్మిచెలీ!
ఎందులకే ఈ వెంజిలి!
ఎంత స్రుక్కి పోయితివే?
ఎంత చిక్కిపోయితివే?
నీకు కలిగిన వలవంత
నాకు తెలుసులే కొంత
ప్రియునికి ఎడమై నీవు
విరహవ్యథ నొందినావు.

తమ్మి

ఔనే ఉషోబాల!
ఆర్తినొందితి బాల
దినరాజు వెడలగని
కనలిపోయితి నిశి
వెలలేని వేదిన నె
న్నెంలోన క్రాగితిని
నిలువెల్ల ముడుచుకొని
తెలవార్లు వేగితిని.
హృదయేశ్వరునికోస

మెదురుచూస్తున్నాను
దరిలేని ఈ విరహ
భరము మోస్తున్నాను.

ఉషోబాల

వెతలు తీరెనులెమ్మ!
పతికి స్వాగతమిమ్మ!
బంగారు రథమెక్కి
వింగిచుంగుల చక్కి
అదుగో! నీ చెలికాడు
అరుదెంచు చున్నాడు.
గిలిగింత పెట్టి నిను
కిలకిలా నవ్వించు
వలపూరు నీ హృదయ
భాండమును కవ్వించు.
తొలగించవే జిఁగు
తెలిమంచు మేల్ముసుగు
నెరిఁకురులు నవరించి
నిన్ను సింగారించి
ప్రొద్దు చేతులబెట్టి
పోదువమ్మా! చెల్లి!

దినరాజు

కెందమ్మిరాణీ!
అందాల బరణీ!
మోమెత్తి నను చూడ
వే, మౌనమును మాని
నీ కనులలో దొరలు
విదుర బరువుల తెరలు
దులిపి ముదమార నిను
పులకింప జేసెదను
నీ నొక్కు చెక్కిళ్ల
పైన కెంపులఁనింపి
నీ కావి మోవి గి
న్నెలలో మధువు తొణికించి
ప్రేమాంబరాశి నీ
చీమాలికల దేల్తు.

తమ్మి

వచ్చితివా! వచ్చితివా!
నెచ్చెలికాడా! ప్రభువా!
శుష్కమైన నాగుండెలో
మదనము గురిపించెదవా!
శూన్యమైన జీవితమున
సొగసులు విరచించెదవా!
బ్రతుకంతయు మూటగట్టి
వలపంతయు దాచిపెట్టి
నీకోసం వేచియుంటి
వేకువనే మేలుకొంటి

దినరాజు

క్షణక్షణము నీ
కమ్మ కమ్మని
వలపు తేనెలు
తలపు నిండగ
తీవెలుగ నీ
తియతీయని
పిలుపు వీణెలు
మేగిరింపగ
ప్రాగ్దిశాద్వా

రమ్ము తెరచి
వచ్చితివి నీ
వదన లలిత
శ్రీ వికాసము
రేకులెత్తగ.

తమిస్ర

ఓ జగన్నుతతేజ!
ఓయి దినరాజా!
నీ చూపులన్ తేలి
నీ చేతులన్ వ్రాలి
విశ్వమునమరుపు నీ
వెలుగు రేకలజాడ
రచియించుకొందు నవ
రత్నాల మేడ
ప్రాయమ్ము విచ్చుకొని
వేయూరు దళములై
పొలయగా నీపాద
పూజచేసెద నాథ!

దినరాజు

నా కరాలలో మొరసే
నవ్యరాగ రసవీణవు.
జవ్వనమ్ము జారిపోని
క్రొవ్వలపుల నెరజాణవు.
నా పతులందరిలో నీ
నే సాధ్వీ శిరోమణిని
తమితో నా కొరకు రాత్రి
తపించె ప్రేమయోగినివి.

తమిస్ర

గడియ యొకయేడుగా
గడిపితివి రేయంత
జామొక్క యుగముగా
సాగించితివి నంత
క్షణమైన నిను బాసి
మనజాల లేదాసి
నీ పాదములచెంత
నే నిలిచియుండెదను
అవిశ్రమ్ము వలపుతో
తొణికించెదను యెదను.

ఉషోబాల

వేమారు విశ్వం
ప్రేమయోగమునదిలి
సిగ్గుదేరిన కన్నె
మొగ్గ మా తమ్మి చెలి
అమరాగ మింటైన
మనసు జారగనీక
చల్లగా ఏలుకొనుమో
ప్రభూ! నాథా!



శ్రీ దాశరథికి లేఖ

శ్రీ ఆరుద్ర

(ఆంధ్రప్రభ సంపాదకుల కోర్కె ననుసరించి శ్రీ దాశరథిగారు "కల్పన తెలుగు నవకవితలో దాని స్థానం" అనే శీర్షికతో ఒక వ్యాసం వ్రాసి అతినవ్యుల కవితలలో సామాన్యులకు వెంటనే అర్థంకాని కల్పనలను సోదాహరణంగా వివరించారు. ఆ వ్యాసాన్ని చూచినతరువాత శ్రీ ఆరుద్రగారు ఈ లేఖను శ్రీ దాశరథికి వ్రాశారు. శ్రీ ఆరుద్రగారన్నట్లు కవి మిత్రులకు లేఖలు వ్రాయడం గూడా కవిత్వంలాంటిదే గనుక ఈ లేఖను ప్రచురిస్తున్నాము. పాఠకుల సౌకర్యం కొరకు ఆంధ్రప్రభలో ప్రకటించిన శ్రీ దాశరథిగారు వ్యాసాన్నిగూడా ప్రచురిస్తున్నాము. —సంపాదకులు)

అత్యంత ప్రియమైన దాశరథీ!

ఈ ఉత్తరం నీకు నేను రాస్తున్నట్టుకాక నాకు నేనే రాసుకొంటున్నట్టు భావిస్తూ రాస్తున్నాను. నిన్ను గత ఫిబ్రవరిలో కాకినాడ కాలేజీలో కలుసుకొంటాననుకున్నాను. అప్పుడు ముఖాముఖిని ఎన్నో విషయాలు మాట్లాడుకొందామనుకొన్నాను. అప్పుడు చెప్పదలచిన విషయాలన్నీ ఇప్పుడు రాయబోతున్నా. ఈ ఉత్తరం ఇంతకుముందే ఎందుకు రాశావుకాదని నీవు కోప్పడవచ్చు. గాని మనసులో ఉద్వేగమున్నా మాటల్లోకి నా వేదనంతా ఇమడదేమో అని భయం.

మనసులోని ఆలాపన మాటలలో మారిపోవు
ఎత్తిన కవితాదీపము ఒత్తి లేక ఆరిపోవు

అని అబ్బూరి రామకృష్ణరావుగారు అన్నట్టు ఇటీవల నాలో నేను నానాబాధా పడుతున్నా. నేను చెప్పబోయేది ప్రజలకు అర్థంకావటంలేదని అందరూ అన్నివిధాలా అంటూఉంటే ఏమో నిజమే, నా చెప్పేవిధానం రుద్రాక్షపాకంలో ఉంటున్నాదని దానివల్ల ప్రయోజనంలేదు అని నేనుకూడా నమ్మవలసిన స్థితిలోకివచ్చా. 'త్వమేవాహం' రాశాక అది అచ్చయ్యాక వచ్చిన విమర్శలు, ప్రతివిమర్శలు, కువిమర్శలు చూసినప్పట్నుంచీ నేను '[illegible]మంగే సుభాషితం' అనే మానసిక పరిస్థితిలో ఉన్నా. ఏదిరాసినా తృప్తి లేదు. అనుకొన్నది అనుకొన్నట్టుకాక అధునాతన- అనే ఎడ్యుకేటెడ్ ఆంధ్రాకి కావలసిన విధంగా తర్జుమా చేయడంలోకి దిగా. అయినా దేశంలో లోకంలో ఎన్నెన్నో జరుగుతూఉంటే ఆ తుఫానుగాలులకి నిజమైన కవితా హృదయవీణ స్పందించక

తప్పదు. నాకు ఆనందానిచ్చే 'గానం' వాయించుకోక - పురజనుల కోరికమీద అల్లాటప్పా పాటలు వాయించేస్థితికి వచ్చా. అందుకే రాజకీయ పద్యాలు, కార్టూన్ పద్యాలు రాయడం సంభవించింది. అందులో కవిత్వంలేదు అని నాకు తెలుసు. పోనీ తాత్కాలిక రాజకీయ ప్రయోజనం ఉందికదా అని సంతృప్తిపడ్డా. అయినా అది నాకు లోలోపల తృప్తినివ్వలేదు. చెప్పగలిగీ, చెప్పకుండా గొంతును మూగచేసుకోడం ఇష్టంలేక ఆమధ్య 'జీర్ణమంగే సుభాషితం'లోకి వ్రాసిన పదిఖండాలు 'ఒక్క ఓ చెలియా' మొదలైన పది శీర్షికలతో అచ్చువేశా. ఇవి సజ్జల కవిత్వం. ఇవికూడా నాకు తృప్తి నివ్వలేదు. ఏమంటే కొన్ని కొన్ని పాదాలు కొంతమందికి కొరుకుడు పడలేదట. "ఇంక 'కొత్తపద్ధతులు' రాయడం మానేద్దాం" అని నిశ్చయించుకొన్నా. రాస్తున్నవి ఆపేశా. కవిత్వం రాయడానికొస్తే ఉద్వేగం ఆగిపోతున్నది. అందుచేత ఉత్సాహం ఆరిపోతున్నది. కవి మిత్రులకి లేఖలు రాయడంకూడా కవిత్వంలాంటిదే. అదికూడా అసాధ్యమవుతున్నది. అందుచేత నీకు సుదీర్ఘమైన ఉత్తరం వ్రాయలేదు. ఎవరో ఒకరిద్దరు సహృదయులైన మిత్రులదగ్గర ముఖాముఖిని స్వేచ్ఛగా మాట్లాడుకోడం తప్ప మరేం చెయ్యడంలేదు. ఇవాళ ఆంధ్రప్రభ ఆదివారం దైనిక పత్రికలో నీ వ్యాసం చదివా. అది చదివాక నీకు ఉత్తరం రాయాలని సత్తువ వచ్చింది. అందుచేతే రాస్తున్నా.

నా త్వమేవాహం అచ్చయ్యాక వచ్చిన ఉత్సాహానికే ఉత్తరం నీ [illegible] దగ్గరనుంచే వచ్చింది అప్పుడు నీకు నేనొక జవాబు వ్రాశా. జ్ఞాపకం ఉందా? రమారమి మనముద్దరమే ఒక పథంలో ప్రస్థానించుతున్నట్టు మనం పురోగమించక తప్పదని వ్రాసినట్టు గుర్తు. ఆ తరవాత బైరాగి పద్యాలతో బైరాగితో నాకు పరిచయమైంది. అతడుకూడా మనలాగే శుద్ధకవి అతణ్ణికూడా అనేకులు అర్థంచేసుకోడంలేదు. అతడి కవిత్వాన్ని ఎందరు ఆస్వాదించగలిగారో నాకు తెలియదు. అప్పుడు పూర్వం నాలోవచ్చిన నిరాశా భావాలు మరీ తీగెలు సాగాయి. ఇంగ్లీషుపదాలు వ్రాసినందున నా పద్యాలు అర్థంకావటంలేదని పండితులు వాపోయ్యారు, పరే శక్తిలేని భారతీయ పద్ధతుల్లో వ్రాసే బైరాగి సంస్కృతపదభూయిష్ఠమైన మంచికవిత్వంకూడా ఈ పండితులు గుర్తించరేం అని మథనపడ్డా. బైరాగికి వ్యాఖ్యానం రాద్దామా అనికూడా అనుకొన్నా. బైరాగి తన పద్యాలు పుస్తకరూపంలో వేయడానికి ప్రయత్నం చేస్తూ కొన్ని తిరగరాస్తున్నాడు. అది అచ్చుఅయ్యాకనైనా నేను వ్యాఖ్యానం

లేకపోతే కనీసం టిప్పణి రాస్తానని చెప్పాను. బైరాగి ఒప్పుకొన్నాడు. అలాగే తదితర పదకవులకి అర్థం చెప్తామనుకొన్నా. నేను చేద్దామనుకొని చేయనిదని నువ్వు ఈ ఆంధ్రప్రభ వ్యాసంలో చేశావు. అందుకు నా ధన్యవాదాలు.

నీకు గుర్తుందా? ఈమధ్య కొన్ని నెలల కిందట ఎవరో తెలుగు స్వతంత్రలో ఒక వ్యాసం రాస్తూ అందులో నేను విశాఖపట్నం సభలో నా 'త్వమేవాఽహం' కవిత్వం కాదనీ, అందులో నేను కృతకృత్యుణ్ణి కాలేదనీ అన్నట్టు ఆటంకించారు. దానికి జవాబు రాద్దామనుకొని కొంత రాశాగానీ ఆ జవాబు బొత్తిగా స్వీయ శంఖ పూరణంగా ఉంటుందేమోనని మానేశా. International P. E. N. President C. V. wedgwood 1952 Anthology కి పీఠిక రాస్తూ ఇలాఅంది. "Whenever the poet has the desire to treat the language as a living thing there will be experiment and there may well be obscurity. whenever the poet has a live reaction to the people and the world about him there will be the personal asides and the topical allusions which, one day, may stand in need of explanation in a foot note. These things are not peculiar to the twentieth century." ఇది మన విమర్శకులుగాని, పాఠకులుగాని తెలుసుకోరా? తెలుసుకొన్నా ఒప్పుకోరా? ఒకటిమట్టుకు నిజం! Waste land వెలుగు చూశాక పాతికేళ్ళకి ఇలియట్‌కి నోబెల్ ప్రయిజు ఇచ్చాక మన పాఠకులు అప్పుడు కాబోలు ఇలియట్ గొప్ప కవేఅని హిగ్గిన్‌బాథమ్స్, కనబడ్డ ఇంగ్లీషు బుక్ స్టాల్సుకి వెళ్ళి ఇలియట్‌ని కొనుక్కున్నారు. అలా కొన్నవాళ్ళలో ఏదో Obsure గా ఉంది - మన కర్థంకాదులే అని ఊరుకొన్నవాళ్ళుకూడా అనేకులు లేకపోలేదు. C. V. wedgwood మహాబాగాఅంది "Laziness of mind makes many people mistake the unfamiliar for the incomprehensible." మన పాఠకుల మానసిక సోమరితనాన్ని, తుప్పపట్టిన మెదళ్ళని నీవురాసిన వ్యాసాల్లాంటి ద్రావకాలతో స్నానం చెయ్యాలి. అప్పుడు గాని కిలంపోదు.

"Genuine poetry can communicate before it is understood" అన్న ఇలియట్ సూక్తితో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. ఆసూత్రంమీదే నేనుగాని, నువ్వుగాని, బైరాగిగాని రాస్తూవచ్చాం. అదృష్టవశాత్తూ నువ్వు నీ రచనలు వృత్తాలలో అనేకం చేశావు కాబట్టి ఖండవల్లి లక్ష్మీరంజనంగారివంటి వాళ్ళు వెంటనే అర్థంచేసుకోగలిగారు. నువ్వు కద్భిన్నమైన పద్ధతిలో రాసినవి అయితే అర్థంచేసుకోలేరని, చేసుకున్నప్పటికీ హర్షించి ఉండరని అనుకొంటాను.

I think we have to fightalone battle అప్పుడప్పుడు మాధవా! మరల నిన్ను అని రథాన్ని తిప్పేస్తామనుకొంటానుగానీ నీలాంటివాళ్ళు సాయపడతానంటే అంతకంటే ఏంకావాలి!

నువ్వూ నేనూ అభ్యుదయ కవిత్వ ప్రయోజనాన్ని గుర్తించాం. మన కవిత్వం ప్రజలకోసం అని మనకు తెలుసు. మన ప్రయోజనం సాధించలేని కవిత్వం మనకి రుచించదు. గాని కవిత్వంకానిది మన 'ప్రయోజనం'కోసం ఎవరు వ్రాసినా అది అసలే రుచించదు. అభ్యుదయ విరోధకుడు కవిత్వం వ్రాసినా అది కవిత్వంగా మనం గౌరవిస్తున్నాం. ఆ శిల్పాన్ని మెచ్చుకొంటున్నాం, గాని దానిలోని ప్రతివిప్లవభావాన్ని ఖండిస్తున్నాం. శిల్పంలేనిదాన్ని మనం ఎంత ఉత్తమాదర్శప్రేరితమైనా హర్షించలేకపోతున్నాం. ఇది బూర్జువా మనస్తత్వం అంటారు. 'మన'వాళ్ళు. నిజం కాకపోలేదు అనిపిస్తుంది. గాని శిల్పం ఉండకూడదా అని, అది అర్థంకాలేదనుమా అని ఎంత అభ్యుదయభావజనితమైన కావ్యాన్ని కూడా మనవాళ్ళు ఖండిస్తూఉంటే మనం డైలమాలో పడక తప్పదు. "టెక్నిక్ లేని కవిత్వాన్ని నేను ఊహించలేను. ప్రత్యేక సంవిధానరహిత వాక్యసందోహాన్ని......నేను కవిత్వంగా ఎంచలేను" అని నేను ఎప్పుడో సోమసుందర్‌కి వ్రాశా. ఈవిధంగా నేను కొందరికి దూరమయ్యానేమో అని అనిపించింది. అయినా ఇప్పటికీ నేను రైటేఅన్న దృఢవిశ్వాసం నాకుంది. నిన్నుగాని, బైరాగిని గాని, నారాయణరెడ్డినిగాని నేను గౌరవించేది మీ శిల్పాలకే. మనకు అభ్యుదయ దృక్పథం ఉండడం మనం సుకవులమవడానికి తప్పనిసరి. కొంతమందికాదన్నా మనం మన విశ్వశ్రేయః - కాంక్షని ఒదులుకోలేము. గానీ సత్వరం ప్రజలకి బోధపడడానికి మనం మనశిల్పాన్ని విసర్జించి సులభగ్రాహ్యంగా వ్రాయాలి అని కొన్నాళ్ళ కిందట అనిపించింది. అందుకే నాత్వమేవాహం ప్రజాకవిత్వం కాదు అని నేనుకొన్నసభల్లో దాన్ని తోసేశాను. ప్రజాకవిత్వానికీ, అభ్యుదయ కవిత్వానికీ తేడాఉందిఅంటే కొంతమంది మిత్రులు నామీద విరుచుకుపడ్డారు.

"సారాసారా సరటండీ" అనేపాట ప్రజలకి సులువుగా బోధపడుతుంది. కొన్నిచోట్ల ఆనందాన్నికూడా ఇస్తుంది. ఇది అభ్యుదయ కవిత్వమా? కాదు. ధూర్జటి కాళహస్తీశ్వర శతకం కాదనగలమా! ఈ పద్యాలు సాధారణ ప్రజలకి వెంటనే అర్థంకాకపోవచ్చు. ఇవి ప్రజాకవిత్వం కాకపోవచ్చు. అయినంత మాత్రాన కొట్టిపారెయ్యకూడదు. ప్రజాకవిత్వానికీ, అభ్యుదయ కవిత్వానికీ తేడాఉంది. ప్రజాకవిత్వం అయినన్ని అభ్యుదయకవిత్వం కాకపోవచ్చు.

-అభ్యుదయకవిత్వం అయినన్నీ ప్రజాకవిత్వం కాకపోవచ్చు అని నేను ఎంత వాదించినా ఒప్పుకోలేరు.—

5-11-53.

పైన రాసినదంతా నీ వ్యాసం చదవగానే వెంటనే రాసినది. ఇక్కడ దాకా రాసి వారం పదిరోజుల (?) ఆగాను. ఇంతవరకూ నిన్ననో మొన్ననో శ్రీశ్రీ చదివి ఒకటన్నాడు. "కవికి నిజమైనశ్రోత మరొకకవి. కొందరు కవులు తమ రచనలకి తామే శ్రోతలై ఏ ఇబ్బందిలేకుండా ఉన్నారు." శ్రీశ్రీ మాటలని కొట్టిపారెయ్య లేకపోయినా పూర్తిగా నమ్మలేను. శ్రీశ్రీ కూడా at heart, art for art sake అని నమ్మేవాళ్ళ కోవలోంచి వచ్చిన వాడు. నేను art for peopl'e sake అని గాఢంగా విశ్వసించుతా. (అయితే ఏది art అంటే అక్కడే చాలా మందిలో పేచీలు వస్తాయి) బూర్జువా కవులంతా art for art sake వాళ్ళు. Christopher Candwell వీళ్ళనుగురించి చాలా బాగా అన్నాడు. Each important Bourgeois poet is revolutionery. They attempt to reach an object in a mirror, only to move farther away from the real object నేనిందాక ధూర్జటిని ఉదహరించానే, ధూర్జటి ఇటువంటి అభ్యుదయకవి! శ్రీశ్రీ, నువ్వూ, నేనూ ఇటువంటి అభ్యుదయ కవులం కాకుండా ఉండాలంటే మనం చాలా పాత 'వాసన'లని తెంచుకోవాలి. పడకకుర్చీ అభ్యుదయకవుల Revolution ఎప్పుడూ Reality నుంచి పలాయనమే!

నీ కొన్ని పద్యాలనీ, వైరాగినీ, నా శ్యామేవా—హాన్నీ ప్రజలు ఎందుకు అర్థంచేసుకోరో నాకు ఈ మధ్య బాగా ఆలోచించాక తెలిసింది. Christophere candwell మాటలు విను "The poet is the most carlt of winters. His art requires the highest degree of technical skill of any artist, and it is precisely this technical skill which is not wanted by the vast majority of the people in a developed capitalisam. He is as out of rate as a medieval stone-carver in an era of plaster cast. As the virtwal proletarianisation of society increases, the conditions of men's work, robbed of spontaneity more and more make them demand a mas preduced "low-brow" art, whose flatness and shallowness serve them to their un-freedom. The poet becomes a "high brow" a man whose skill is not wanted It becomes too much trouble for the average man to read poetry." శ్రీ శ్రీ మరో ప్రపంచాన్ని అన్నా

భుని రథచక్రాన్ని గాని చదివే విద్యార్థులు "కవితా ఓ కవితా"? అట్టే చదవని "low brow" కవిత్వాన్ని ప్రజలు కోరుతున్నారని కవి 'అలిగి' వాళ్ళని తిడతాడు వేణు గోపాల శతకంలో

ఏదంబులకు ముంగ తెంకడే బుగుసేటు
బ్రహ్మ సెప్పను మాల పాటిగాడు
కయితములే సెప్ప బోగము చినంకడె సరి
సంగీత ఇద్దెకు సాకలెల్లి"

అంటూ 'వాపోతాడు'. కూచిమంచి తిమ్మకవి "కావుకవీశ్వరుల్ కంచరయోగులు సాతానివైష్ణవుల్ సాతెభటులు........ భూతలంబున గలిదోషహేతుకమున ప్రబలులైరింక నేమి చెప్పంగవలయు" అంటాడు. పాషాణపాక ప్రభువులు తమ కల్పనలని అర్థం చేసుకోలేదని 'అలగా' జనాన్ని నిందిస్తే ఎవరికి నష్టం. "పాషాణా దపి పీయూషం స్యందతే?" ఏమో తినడానికి శేముషి కావాలి!

త్వమేవాహంలో కావ్యాన్ని ప్రవాహంగా ఊహించాను. పర్వతదశ, ఉపనదులు ప్రవాహదశ రాసేక నదీ ముఖద్వారాన్ని సాగర సంగమాన్ని రాద్దామని మానేశాను. ఈ ప్రవాహం కాలానికి పర్యాయపదం. కాలానికి సంకేతం గడియారం. గడియారం మనసంఘం. గంటలు శ్రీమంతులు. నిముషాలు మధ్యమతరగతివాళ్ళు. సెకండ్లు 'అలగా' జనం. చిన్నముల్లు శ్రీమంతుల మనస్తత్వానికి సూచి, పెద్దముల్లు మిడిల్ క్లాస్ వాళ్ళ భావాలకి బరామీటరు. సెకండ్ల ముల్లు శ్రామికజనుల ఫిలాసఫీకి కొలబద్ద! ఇసకగడియారం, నీటిగడియారం పాతకాలపు సంఘాలు. స్టాప్ వాచీ విప్లవాన్ని 'టైం' చేసే సాధనం. పెండ్యులం చెప్పక్కర్లేదు. ఈవిధమైన సంకేతాలు వాడుకొంటే చెప్పేదాకా ఎలా తెలుస్తాయి!

ఇంతకీ నీకో విషయం చెప్పాలి. త్వమేవాహం రాయడానికి ఏది ప్రోత్సాహమిచ్చిందో ఎవరికీ ఇంకా తెలియదు. ఎప్పుడైనా అవకాశంవస్తే బయట పెట్టు! నేను 'తెలుగు స్వతంత్ర'లో రాస్తా అతనికి జవాబురాస్తూ వివరిద్దామనుకొన్నా. గాని చెయ్యటంలేదు. కనక ఈ అవకాశం నీకు వదిలేస్తున్నాను, బాధ్యత నీ భుజాలమీద పెడుతున్నా!

1948 వ సంవత్సరం మార్చి పదవతారీఖు కృష్ణాపత్రికలో "నా కొత్త స్వాతంత్ర్యం ఎప్పుడో పోయింది" అనే వార్తలో ఒక "రజాకార్లచే చెరపట్టబడ్డ స్త్రీ కథనం" వచ్చింది. దాని వివరాలు ఇవి: "సుమారు పదిపన్నెండు రోజుల

కింకటి విషయం. రైలు గుడివాడ దాటి వెడుతోంది. ఇందుపల్లి సమీపంలోకి వచ్చింది. రైలుపెట్టెలోవున్న ప్రయాణీకులు హైదరాబాదు విషయాలు చెప్పుకొంటున్నారు. రజ్వీ దురంతాలు, కాందిశీకుల కష్టాలు వర్ణించి, విషాదభరితులవుతున్నారు.

"ఇంతలో ఆ పెట్టెలో ఉన్న ఒక వనిత లేచినిలబడింది. వలువలు తీసివేసింది. నగ్నంగా నిలబడింది. ఏమిటీ ఘోరమని అంతా తలలు వంచుకొన్నారు. ఆమె అలాగే నిలబడింది. ఆ పెట్టెలో ఉన్న ఒకవృద్ధుడు ధైర్యంచేసి- 'అదేమిటమ్మా!' ఆడపిల్లవు, అలా నగ్నంగా ఉన్నావు- తప్పుకాదూ" అన్నాడు.

"ఆ మాటతో ఆమె తోకత్రొక్కినట్టిగా లేచిందట. 'తప్పా, నాకు తప్పా? ఏ నోటితో చెప్తున్నారామాట. నేను ఆడదాన్నా? నైజాం కిరాతకులు నన్ను వారంరోజులు నిలా నగ్నంగా చెట్టుకు కట్టివేసి అట్టేపెట్టారు. నా స్త్రీత్వాన్ని ఆనాడే దొంగిలించారు. నా ఆడతనం ఆనాడే పోయింది. ఇంకా ఆడదానినంటారేమిటి? చూడండి, నా ఒంటినిండా గాయాలు. స్త్రీత్వం ఒకసారి పోయింతరవాత మళ్ళా వస్తుందా? ఇక వున్నది మా[illegible]తి! మీరిలా కూర్చొని కబుర్లు వింటున్నారు. నేనేం సిగ్గుపడవలసిన పనిలేదు. మీరూ పడవలసింది' అని ఒక్కొక్క ప్రయాణీకుని దగ్గరకువచ్చి తన ఒంటినిండావున్న గాయాలు చూపింది. పెట్టెలో వాళ్ళంతా సిగ్గుతో తలవంచుకొన్నారు. ఆమె విషాదగాథవిని కన్నీరు కార్చారు. తరువాత ఆమె వలువలు ధరించి వెళ్ళి ఒకచోట కూర్చుంది.

"ఆమె ఇలా అప్పుడప్పుడు అన్ని తరగతుల రైలుపెట్టెలలోకి వెళ్ళి ప్రచారం చేస్తున్నదని తెలిసింది.

"(—ఆ దృశ్యాన్ని స్వయంగా చూసి ఆమె వాక్యాలువిని, కన్నీరుకార్చిన ఒక ప్రయాణీకుడు.)" పంపిన [illegible] ఈ వార్త చదివాక త్వమేవాహం మొదలెట్టా.

"ఆలోచనల [illegible]
పురుషుల III క్లాసు [illegible] గురించి
చిట్టెలుకలగురించి, చెడపురుగులగురించి
చిన్న చిన్న చీమలగురించి సంభాషణ. రెయిల్లో, రెయిన్లో
చెయిన్నులేని మగాళ్లముందు చెడపురుగులు కాని మగాళ్ళముందు
నిటారుగా నించోని తనబట్టలు నింపాదిగా తాపీగా విలచుకొనే
నిటారుగా నిస్సిగ్గుగా నించోనే నీతిమంతురాలు."

అనేదానికి కృష్ణాపత్రికలో రిపోర్టు అర్థం.

పోలీసుచర్యకి పూర్వం తెలంగాణా అంతర్యుద్ధంలోని స్పెయిన్ దేశం లాంటిది. 'స్పానిష్ సివిల్ వార్' యూరోపులోని మేధావులను కదిలించింది. తెలంగాణా భారతకవులని కదిలించగలిగినది. స్పెయిన్ కి వెళ్ళ, ఆడెన్, స్పెండర్, సి. డే. లూయీస్. జార్జి బార్కరు రాసిన కావ్యాలు ఖండాలుగా అఖండాలుగా చదివినవారికిలో కృష్ణాపత్రికలోని రిపోర్టు 'స్పెయిన్' భావాన్ని కలిగించక మానదు. "స్పెయిన్ ఈజ్ ఇన్ స్పెయిన్" అనే తత్వమేవాహంలోని రెండవర్థానికి నరత అర్థం ఉందని ఊహించుకోగలరా? జేమ్సు జాయిస్ Finnegan's wake లో నది కనానాయిక. ఆల్బా ముక్కమాటలో రాశాడు. Ninny goes Nany goes nanening by అనే [illegible]. Ulysses లో Bloom నదిదగ్గర చాకలి స్త్రీలు బట్టలు ఉతుకుతున్నప్పుడు సంచరించే ఘట్టంలో Cant hear with waters of, hithering thithering waters of, my toos went moose అనే ప్రవాహ [illegible] రాశాడు. అదేశిల్పాన్ని మనస్సులో పెట్టుకొని [illegible] కొత్తగా ఉండాలని కావ్యాన్ని మొదలెట్టి [illegible] స్వర్గలోకి [illegible] పర్వతాలలోని సెలయేరు లాగ ఉండాలి [illegible] 'జీర్ణమంగే సుభాషితం' ఎంతేస్తా! [illegible]

Dylan Thomas [illegible] "A poem by myself needs a host of images because its centre is a host of images. Each image holds within it the seed of its own destruction, and my dialectical method, as I understand it, is a constant building up and breaking down of the images that come out of the central seed" Dylan Thomas [illegible] Linden Huddle Stone అనే [illegible] It is the high frequency of this cycle of images that makes Thomas work so difficult to understand, for the reader is bound to lag behind on one image while the poet has flashed over to another" అన్నాడు. Dylan Thomas ఛాయలో పోయిన నాలోకూడా ఇదేలోపం అని నా [illegible].

[illegible], [illegible] అతియథార్థంలో అతియూ[illegible], ప్రతిఫలానికి [illegible] మనంచేసే పరిశోధనలు చనిపోవచ్చు. గానీ E. E. Cumming చెప్పినట్లు 'The most we die, the more we live"

"నా తపస్సు ఫలించి, నా గీతం గుండెలలో ఘుల్లిల్లగ
నా [illegible] మంత్రంగా మోగించాలని.'

ప్రతి కవీ అనుకొంటాడు. అది సాధించడానికి- కృషిచెయ్యాలి.

If the lost word is lost. it the spent word is spent
If the unheard, unspoken word is unspoken, unheard.
(T. S. Eliot)

నాకు నేను C Day Lewis లాగ చెప్పుకొంటాను.

Let yours be the stand and stir
Of a flooding indignation
That channels the dry heart deeper
And sings through the dry bone

ఈ ఉత్తరం అనంతంగా సాగుతున్నది. మన ద్దరం ముఖాముఖిని కలుసుకొంటే మంచిది. అన్ని మాట్లాడుకోదాం.

తెలంగాణా పరిమితమైంది. ఎప్పుడో ప్రాచీన గోడల మధ్య చెరలలోంచి తెలియకుండాపోయింది. రెండు మూడు 'ఎక్స్పెరిమెంటు'లో ప్రకాశించకుండాపోయింది. ఎప్పుడో ఒక్కొక్కప్పుడు వస్తా.

నారాయణరెడ్డిగారికి నా నమస్కారాలు చెప్పు. ఆయనతో నాకు పరిచయం లేకపోయినా ఆయన కవిత్వంతో ఉంది. ఆయన మంచి కవిగా నిలబడతాడు. అందుకే అలాగని ఒప్పుకొని మొహమాటం లేకుండా అతనికి నేను రాసిన మొదటి ఉత్తరంలోని (ఎప్పుడో ఆయనకు ఒకే ఒక్క ఉత్తరం రాశా) ఆయనలో నాకు కృష్ణశాస్త్రి కనబడుతున్నాడని రాశాను. అందుకు ఆయన ఏమన్నా అనుకొంటే — అనుకోవాల, ఆయన స్వంత గొంతుకని మరీ స్వంతం చేసుకోవాలని అని రాశానని చెప్పు!

రాబోయే పదేళ్ళలో తెలంగాణా, సాహిత్య సామ్రాజ్యానికి మార్గదర్శి అవుతుంది. తెలంగాణా నుండి భావి సాహిత్య సూత్రాలు వెలువడతాయి. వెలువడతాయి. కోస్తా జిల్లాలు స్తబ్దమైపోయాయి. రాయలసీమలో భావావేశం బాగా కలుగలేదు! తెలంగాణా అంతటా నాకు ఉత్సాహం రేకెత్తేటట్టు కనబడుతున్నది. నువ్వు చేయవలసిన విధులు చాలా ఉన్నాయి. తెలంగాణా నుండి క్రొత్తైన కవులు సరైన దృక్పథంతో తయారవుతున్నారు. నా Influence అక్కడి కవులలో చాలామందిమీద ఉంది. వాళ్ళందర్నీ వ్యక్తులగా, ఒక్కొక్కరూ ఒక్కొక్క గొంతుకతో, వాణితో అవతరించేటట్టు చెయ్యడానికి ప్రయత్నించు. నన్ను అనుకరించడం మానెయ్యమను, గాని నువ్వు వాళ్ళని చేయూతనిచ్చి సక్రమపథంలో పెట్టు.

ఈ ఉత్తరానికి జవాబు రాస్తావా? నా ప్రశ్న పాతదే!

ఆ. ప. ప్ర.

10, Sadulla Street, T Nagar,
MADRAS - 17.

ఉత్తరానికి ఎదురుచూస్తూ

Your commrade in words
ఆరుద్ర.

కల్పన - నవకవితలో దాని స్థానం

శ్రీ దాశరథి

"కేచిత్ కవీనాం నవా దృష్టిః"—(ధ్వన్యాలోకం)

వర్తమాన కవులంతా ఆధునికులు కారు. వారిలో ఆధునికులు కొందరే. ఈ శతాబ్దంలో వెలసిన కవులందరినీ వర్తమాన కవులనవచ్చును. వీరిలో మళ్ళీ వ్యాసునివలె మహాపురాణాలు సృష్టిస్తామని [illegible] వున్నారు. అట్టివాళ్ళను నేను ఆధునికులు అనలేను. ఆధునికత అంటే ఏమిటి? అని అడిగితే అతన్ని గూర్చి చాలా చెప్పవచ్చుగాని మొట్టమొదట ఆధునికునిలో వుండవలసిన లక్షణం మతాన్ని గురించిన దృష్టి లేకపోవడం. మతం ఈనాటి లోకంలో మానవుడికి ఉపాదేయం కాదు. అట్లాగే గతం. గతాన్ని గూర్చి వల్లించిన రోజులు పోయినై. ఇప్పుడు కవి భవిష్యత్తు [illegible] ముందుకు సాగాలి. దీన్ని నవదృష్టి అంటాను. ఈ నవదృష్టి వున్నవాడి [illegible] కావ్యాలలో నవకల్పనలు, నవచిత్రణలు కొల్లలు కొల్లలుగా కనిపిస్తాయి.

కాళిదాసాదుల కాలం [illegible] నవకల్పనలను గూర్చిన ఆలోచనే పోయిందనుకుంటాను [illegible] భయపడి కవులు స్వతంత్రంగా నూతన కల్పనలు [illegible] వెనుక [illegible] వేయబట్టి ఒక వేయి సంవత్సరాలకు పైగా [illegible]. అసలు సృష్టి. అయినప్పుడు అతను [illegible], దాని పరిణామంలో పోరాడవలసిన అవసరం లేదు. [illegible] కవులు 19వ శతాబ్దం నాటి నుంచీ ఎత్తి చూపుతున్నారు. కేవలం [illegible] రీతులతోనే పరిచయముంగల మనకు ఫ్రెంచి సంప్రదాయాలు, [illegible] కవులు కావ్యాలలో చేసిన నూతన కల్పనలు మున్నగు వాటిని గూర్చి శ్రీశ్రీ వంటి [illegible] మన తెలుగుదేశంలో తెలుసు. పాల్ ఎలువార్డ్, అరాగా, క్లాడ్ రాయ్ వంటి ఫ్రెంచి మహాకవులు తమ కావ్యాల్లో చూపించిన చమత్కారాలు ఆధునిక కాలంలో మరే భాషలోనూ కాన్పించవు అని చెప్పవచ్చు. వీళ్ళు అధివాస్తవిక కవులు. తెలుగుదేశం అధివాస్తవిక వాదాన్ని [illegible], దానిపై దుమ్మెత్తిపోసి తన తెలివితక్కువతనాన్ని రుజువుచేసుకుంది. నిజం ఆలోచిస్తే అధివాస్తవికత నవకల్పనలకు ఎంత దోహద మిచ్చింది! ఎంత అలంకారం కలిగించింది!

అసలు కొత్తరకంగా ఊహించడానికి మనకు స్వేచ్ఛవుందని ఘంటాపథంగా చెప్పి కొందరు పెదమొహం విద్వాంసుల శాస్త్రోక్త ప్రవచనాల వజ్రాఘాతాలకు

గురియై, వాటిని తట్టుకుని మేల్కొన్న తెలుగు మహాకవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి. ఈయన కవిత్వాన్ని తెలుసుకోలేనివాళ్ళు, అందులోని చమత్కారాలకు ఓర్వలేక వాటిని తుప్పుపట్టిన కొలమానాలతో కొలిచి కొలిచి నిందించేవాళ్ళు ఈనాటికీ అక్కడా అక్కడా మిగిలివున్నారని వింటున్నాను. ఇక ఆరుద్ర వంటి వాళ్ళ రచనలకు (వారిదృష్టిలో) తావేదీ? అయితే కాలం ఈ దివాంధుల చేతిలో బందీ కాదు గనక, ఒయ్యారంగా కృష్ణశాస్త్రిని పతాకగా చేసుకొని, శ్రీశ్రీ, ఆరుద్రలను రెండు చక్రాలుగా అమర్చుకొని, మహారథంలా వెళ్ళిపోతున్నది.

వీరు కావ్యాలంకారాలలో విప్లవం తెచ్చినవారు. ఆడెన్, ఇలియట్‌లు ఆంగ్ల కవిత్వంలో ఇలాగే చేశారు. అసలు కల్పనలు, అలంకారాలు, చిత్రణలు ఈనాడూ ఎందుకు చెప్పాలి అంటే కవి చెప్పదలచుకునేది వట్టి నగ్నమైన తాత్త్విక విషయం కాదు. అది శాస్త్రజ్ఞుడే చేయగలడు. కవి వాస్తవాన్ని చెబుతూ, దాన్ని తన కల్పనలతో ముసుగుపెట్టి మనకు అందిస్తాడు. అతడు విమర్శకుడు, విజ్ఞాని, వినోదకుడూ. అతడు చెప్పదలచుకున్న విషయాన్ని మనం ఇష్టపడకున్నా వినిపిస్తాడు మనకు. మనం ఓపికగా వింటాం. అందుకు అతను ఉపయోగించే ఎత్తుగడలలో ఈ మాటబొమ్మలుకూడ ఒకటి.

కల్పనలు రెండు రకాలు. ఒకటి: మేధాగత కల్పన, రెండు: అప్రత్యక్ష కల్పన. మొదటిదానికి కార్యకారణ జ్ఞానం ఆధారం. రెండోదానికి హృదయోద్వేగం ఆధారం. కొన్ని సందర్భాలలో ఈ రెండు కల్పనలూ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఒకదాన్ని ఒకటి బలపరచుకుంటాయి. అట్టి సందర్భాలలో దీన్ని శ్లిష్టకల్పన అనాలి. ఈ వ్యాసంలో కల్పన అనే శబ్దం నేను వాడినప్పుడు అది వ్యంగ్యము, అలంకారాలు. ఇతర శబ్ద నాదచిత్రాల ప్రగాఢ సమ్మేళనం వల్ల ఏర్పడిన మాటగా భావించాలి. కల్పన (ఇమేజరీ) దీనికే పర్యాయపదం అనవచ్చును.

మేధాగత కల్పనకు చెందిన ఉదాహరణలు కృష్ణశాస్త్రిలో అనేకం చూపించవచ్చును. ఈ క్రింది గేయం పాడి మీరే వినండి లోలో.

మింట నిచటనా మెరయు చుక్కల కంట జూచితి కాంక్షలూరగ
కాంక్షలూరిన కొలది చుక్కలె కాంచి బ్రతుకే గడపితిని.
చేరి కందెడు పూలకొరకై చేయిచాపక, చేరి కోరక
దూరముగ లేవంచు వానిని దూరి వదలితిని.

మింట చుక్కలదృశ్యమాయెను చేతి కందెడు పూలు వాడెను
సార హీనపు జీవితమునకు కోరికలె మిగిలెన్.

చుక్కలు, పూలు, కోరికలు: కోరికలు, పూలు, చుక్కలు; కోరికలు ఒకమాటు పూలు, ఒకమాటు చుక్కలు. కోరికలు తీరునప్పుడు పూలు, తీరనప్పుడు చుక్కలు. పూలూ, చుక్కలూ ఉపాదేయములే కాని తీరని కోరికలు కృష్ణశాస్త్రికి పనికిరావు. అందుకే చుక్కలపై కాంక్ష. ఆ కాంక్షలు అనంతంగా పెరుగుతాయి. చుక్కలు అనంతంగా మెరుస్తాయి. ఇది మొదటి రెండు గేయాల్లో మనకు తెలుస్తోంది. మూడో గేయంలో - సారహీనపు జీవితానికి కోరికలే మిగిలాయి అంటున్నాడు. సారహీన జీవితానికి కోర్కె సారాన్ని ప్రసాదిస్తుంది. ఇక్కడ కోర్కె అటు చుక్కలకు, ఇటు పూలకు పోలిక. అందుకోసం చుక్కలూ, పూలూ రెండిటా తనకు ఒకే లెక్క అంటాడు.

విశాలలోకం నెక్లెస్‌లోపల పొదిగిన ప్రపంచ
పెట్లోవున్న నీ ఆశయాల జవరాలి జవనాల నుచు కొంటుంది.--(ఆరుద్ర)

నెక్లెస్‌నూ, అందులో మిసిగే రత్నాల్ని ఆ రాలినీ తీసేసినా 'ఆశయాలూ' గుచ్చుకోవడం మిగులుతున్నాయి. లోకంలోని దుష్టసంఘటన నిరుపంతులైన మానవుని ఆశయాన్ని నాశనం చేస్తూందని చెప్పడానికి మనముందు విచిత్రమైన, నూతనమైన ఒక చిత్రాన్ని నిలుచోపెట్టి వాస్తవం బోధిస్తున్నాడు అనవచ్చు. ఇది సంప్రదాయ సిద్ధమైందే. ఇది మన అలంకార శాస్త్రంగా అందే పోలికయే. కాని, కొన్ని చోట్ల మనం ఆరుద్ర మాటలను పోల్చుకోలేం. దానికి కావలసిన స్వచ్ఛందస్థితం మనకు లేదు. [illegible] చిత్రం చూడడానికి కళ్ళజోడు ఆధారంవలె మనకు వ్యాఖ్యానం ఆధారం కావాలి. కాళిదాసాదుల కావ్యాలపై కువ్యాఖ్యలూ, కువిమర్శలూ చేసినవాళ్ళ దుర్బుద్ధివలన కాళిదాసు కావ్యం చెడలేదు. "భారతీ కాళిదాసస్య కువ్యాఖ్యా విషమూర్ఛితా" అని బాధపడి మల్లినాథుడు సంజీవినీ వ్యాఖ్య రాశాడు. అయితే ఈనాటి నవకల్పనలకు వ్యాఖ్య వ్రాయవలసిందేనా? అంటే అక్కరలేదు. ఈనాటి మానవుడు నిశితంగా చూడగల శక్తి కలవాడు. ఇంకా అలవరచుకోగలడు ఆ శక్తిని. అది అలవడుతున్న కొద్దీ నవకావ్యాలలోని చమత్కారాలు రోజురోజూ బయల్పడుతాయి. కవులు తమ కావ్యాలలోని చమత్కృతుల్ని గూర్చి వ్యాఖ్యానించరాదు. వారు సృష్టించి ఊరుకోవాలి. ఇదే ఆనాడు కృష్ణశాస్త్రి, ఈనాడు అన్నదాదులా చేస్తున్నది.

పైన ఉదహరించిన ఆరుద్ర గేయశకలం మనం జీర్ణించుకున్నా, జీర్ణించుకోలేక అజీర్ణంచేసి గాభరాపడే చిత్రాలు కొన్ని ఆరుద్ర కావ్యంలో వున్నాయి. అవి ఒకటి రెండు వుదాహరిస్తాను. ప్రతికొత్త విషయానికీ గాభరా పడడం మన అలవాటు. మా తెలంగాణంలో పోలీసుచర్య జరిగిన తరువాత చాలామంది ఆ కొత్త వాతావరణానికి అలవాటుపడలేక గాభరా పడ్డారు. వచ్చిన మార్పు మంచిదే. అది అలవడేవరకు చిక్కు. అలాగే కావ్యాల్లోని నవకల్పనల విషయంలోనూ.

ట్రెయిన్‌లో స్టెన్‌గన్‌లా
తెల్లు చిట్టెలుకలు
టెయిన్నులో మగాళ్ళు
చెరబట్ట ఆడవాళ్ళు
చెదప్రుముగులు సోల్జర్లు
సోల్జర్లు
చెదిపట్టే బ్యాంకులు
తెల్లని దేహాంపు ట్రాప్పులు
తెల్లు చిట్టెలుకలు
కాకి మెడ నునురంగు
సోన్న తెలుపు, విద్యా తెలుపు
తెల్లు చిట్టెలుకలు

గబగబా పై పంక్తులు చదివితే భావం తెలియదు. తెలియదుగాని కవి ఇది వ్రాస్తున్నప్పుడు పొందిన ఉద్వేగం తెలుస్తుంది. ఇది ఇలియట్‌లో లేని ప్రత్యేక లక్షణం. ఈ ఉద్వేగం గమనించబడిన తరువాత ఆ పంక్తుల్లో ఒకటి రెండు విడిచేసి చదవండి. నేను వేసిన అంకెల ప్రకారం చదవండి. తరువాత రెండు మారులు ఒకేవరసలో "తెల్లు చిట్టెలుకలు" చదవండి. తరువాత 8, 9 పంక్తులు చదవండి. తరువాత మీరు గమనించే అర్థం ఇది:—

ఆడవాళ్ళను బంధించి స్త్రీలను తెగస్తున్నారు సోల్జర్లు. సోల్జర్లు బలమైన వాళ్ళు. ఇది ఊహించేవరకు పైశాచిక కార్యకలాపాలు చీకట్లలా మన కళ్ళ ముందు పరచుకుంటాయి. ఆ చీకటిలో మనకు మనకగా కనిపించీ కనిపించక-నట్లుటి కాకి శరీరంలో మెడవద్ద మాత్రం కొన్ని నునురంగు (తెలుపు) కనిపించినట్లు ఆశ. మంచు తెలుపు. మంచుబొట్లు తెలుపు. ఈ తెలుపులోంచి మహాకణం బయలు వెడలాలి.

ఇక చెట్లు, చిట్టెలుకలు" క్రాయిన్‌లో స్టైన్‌గన్‌లా, చెట్లు చిట్టెలుకలు" పెద్దచెట్లు, చిన్న చిట్టెలుకలు ఏంచేస్తాయి ఏం చేయగలవు? ఇదీ మానవునిస్థితి. వీడు చీమగా మారి, దుష్టశక్తులు పాములై, చీమలలో సంఘటనశక్తి పెరగాలి. ఇది తరవాత పంక్తుల్లో చదవండి (త్వమేవాహం)గా ఇలా 'త్వమేవాహం' నిండా ఉద్వేగోపబద్ధములైన అభినవ స్వరనాద కల్పనలు కొల్లలు.

వసువుదాసు పొగ మంచుకు విప్పలేదు. అది దురదతోగాని, మరో కారణానగాని కిటికీ తలుపులకు ఆ వీపునుచేసి రుద్దరు!

"విజ్ఞానం నల్లమందూ మానే రంగరించి గుటకేస్తుంది."

"కిరాణా కొట్లో ఘటలు తెచ్చి తమను తాము హెచ్చువేసు కుంటాయి"

ఇలియట్ ఇమేజరీకన్న ఆరుద్ర ఎన్నిరెట్లు ఎత్తుగా ఊహించి మనకు భావనా వైచిత్రిని కలిగిస్తున్నాడో చూడండి.

ఇదీ నవకల్పన.

నవదృష్టి వర్తులంగా వుంటుంది. దానికి ఆది అంతం వుండదు. ఆది అంతంలేనిది ఉత్తరధ్రువం. భూమి అట్టిది, సూర్యుడు అట్టివాడు. దైవం అనేది అట్టిది.

"మా దృష్టిని వర్తుల మార్గం. ఆద్యంతరహితం.
సంధ్యాశ్రువులం, సందేహభావులం
ప్రశ్నలే, ప్రశ్నలే. జవాబులు సంవృక్తి పరతవు." —శ్రీశ్రీ.

"మాకు గోడలు లేవు" —శ్రీశ్రీ

....
"వెలుగులోని చీకట్లే, ఇరులలోని మిణుగురులే చూస్తాం" —శ్రీశ్రీ.
....
"మంచికీ చెడ్డకీ నడుమ, కంచుగోడ లున్నాయి మీకు" —శ్రీశ్రీ.

"మీ కన్నుల చూపులు నరకలోకాలో!" —శ్రీశ్రీ.

"వానంత సమీరం నీవై, హేమంత తుషారం నేనై—
నీ ఎగిరిన జీవ విహంగం నా పగిలిన మురళి హృదంగం
చిగురించిన తోటలలోనే, చితులుంచిన చోటులలోనే—

మలయమారుతై చలించినపుడే విలయమారుతై జ్వలించినపుడే—

కాలానికి కళ్ళెం వేస్తాం, పేమానికి గొళ్ళెం తీస్తాం. —శ్రీశ్రీ.

"ఋతువుల రాణీ వసంతకాలం మంతకవాటం తెరచుకుని,

కంచు వృషభముల అగ్నిశ్వాసం క్రక్కే గ్రీష్మం కదలాడీ" —శ్రీశ్రీ.

ఇవన్నీ నూతన కల్పనల ప్రోవులు:—

ఈ మాటపొత్తులు రెండు ప్రయోజనాలను కలిగిస్తాయి.

(1) మన ఊహాచిత్రాన్ని విపులంగా, వివరంగా విస్తరింపజేసి మనకు అందజేయడం.

(2) ఒక భావాన్ని (సాధారణంగా చెప్పేదానికన్న) అధికంగా కేంద్రీకరించి, చురుకుగా చెప్పడం.

అయితే సాధారణంగా పాఠకులకు శ్రమపడ్డా స్ఫురణకురాని కవిసమయాలను ఉపయోగించితే కొంత చిక్కు ఏర్పడుతుంది. జీసీ, కెయిన్, ఆబెల్ అంటే చప్పున తెలియదు. ఈవ్, ఆడం అన్నా మనవాళ్ళకు అర్థంకాక పోవచ్చు. అల్లాగే "అక్టోబరు విప్లవం" అన్న శబ్దం వాడితే రష్యాలో జరిగిన విప్లవం స్ఫురించాలి పాఠకునికి. ఇందుకు కొంత జగచ్చరిత్ర, వివిధదేశాల గాథలూ తెలిసి వుండాలి. ఈనాటి మానవుడు, ఇండియా వరకో, తనరాష్ట్రం వరకో హద్దులు కట్టుకు కూచోలేడు. దాని పరిధులు దాటి, ఇతర మండలాల దాకా తన ఊహను పరుగెత్తించాలి. అందులో ప్రత్యేకించి బాగా అభివృద్ధి చెందిన నాగరిక దేశాలను గురించి మరీ తెలిసి వుండాలి. ఆదేశాల అనుభవాలు మన స్వాతంత్ర్యోద్యమాలలో, సాహిత్యోద్యమాలలో, శాస్త్రీయ పరిశోధనా పద్ధతిలో ఎంతో ఉపయోగపడ్డాయి; పడుతున్నాయి. వివిధ రంగాలలో వాళ్ళు చేసిన పరిశోధనలు వాళ్ళందరికే కాక లోకం అంతటికీ ఉపయోగపడుతున్నాయి. శమీవృక్షం అనగానే ఉత్తర గోగ్రహణం అంతా మనకు జ్ఞాపకం వస్తుంది. "క్రిస్టమస్ ట్రీ" అంటే వాళ్ళకు దేదీప్యమానమైన కాంతితో ఆ చెట్టు స్ఫురిస్తుంది "భీమ బలుడు" అనే పదకు భారతంలో భీముడు స్ఫురిస్తాడు. "యులిసిస్" అంటే వాళ్ళకో మహావ్యక్తి కనపడతాడు. 'లాటస్ ఈటర్స్' అంటే భోగలాలసులు అనడానికి పర్యాయంగా వాళ్ళు వాడవచ్చు. మనం ప్రగల్భాలు పలికేవాణ్ని ఉత్తరుడితో పోల్చి చెప్పవచ్చు. గాంధీ, జీసస్ వంటి వాళ్ళను జగత్తులో అన్ని దేశాల, అన్ని భాషల కవులూ వాడవచ్చు. లిబిడో అనగానే తెలుగువాళ్ళకు, (భారతీయులకు ఎవ్వరికీ చప్పున అర్థంకాదు. అంత

మాత్రాన ఇవి వాడరాదని కాదు. ఇలియట్ వైదిక శబ్దాలు కొన్ని వాడాడు. అలా వాడితేనే గాని పాఠకునికి తెలుసుకోవాలనే ఆసక్తి కలగదు. మనం ఇంగ్లీషులో లాటిన్ శబ్దాలు వాడతాం, వాటిని గమనిస్తాం.

కల్పనలు ధ్వన్యాత్మకంగాను, స్వప్నశిల్పంతో కూడుకున్నవిగానూ వుంటాయి. ఇవి మరీ అర్థంగానట్లు అనిపిస్తాయి. వీటిని అర్థంచేసుకోడానికి మనో విజ్ఞానశాస్త్రంతో పరిచయం వుండాలి. మలార్మే మున్నగు ఫ్రెంచికవులు స్వప్న శిల్పాన్ని కల్పనలకోసం బాగా వాడుకున్నారు. "ఎగిరిన స్వప్నాలు" అన్న తన కృతిలో సి. నారాయణరెడ్డి "నిదుర సంకెళ్ళు నన్ను వదలలేవు, ముద్దుల చెక్కిళ్ళు దాటి కదలిపోవు" అని రాస్తాడు. ఒక మధురానుభూతి చిరకాలం ఉనికిని ఉండటాన్ని స్వప్నంతో కలిపి చెబుతున్నాడు. ఈయన వీణ తీగలను "వల్లకీ వల్లికలు" అని సంస్కృతీకరించడంలోనూ ఈ స్వప్నశిల్పం ద్యోతక మవుతుంది. వీణకున్న తంత్రులు తీగలుగా (లతలుగా) ప్రాకి ప్రాకి పందిళ్ళకి అల్లుకొని పూలు పూస్తాయి. అవి పరిమళిస్తాయి. రాగం వినగా వినగా గాని అవ్యక్త మాధుర్యం గోచరించదు. వీణావాదనం విని దాన్ని గురించి కలలుగంటే పందిరిపై పూలు పూసినట్లు, గాలికి కదలాడినట్లు ఆ పూలలోంచి నూతన రాగా లాపనం జనించినట్లు కనిపిస్తుంది. అసలు రాగం తీగలా సాగి పైకి ప్రాకిపోతుంది. తీగ పందిరి ప్రాకడానికి మూలం నేలలు కావాలి స్వప్నంలో వల్లకీ వల్లిక మన కళ్ళముందు అకటా రాగంలా అల్లుకుపోయి మన మెదడులోకి పాకిపోతుంది. "వల్లకీ వల్లిక" అని ఇదివరకు ఎవ్వరూ అనలేదు. ఇది నవ కల్పన. నారాయణ రెడ్డిలో, ఆధునికులలో ఎందుకోగాని నాకు అనంతంగా నవ కల్పనలు కనిపిస్తాయి. వీరు ఇదివరకూ కల్పనా ప్రవీణులు. వీరిలో అమృత ఉద్వేగోద్ధత కల్పనముచేస్తే. నారాయణరెడ్డి మేఘాగత కల్పనలు చేస్తాడు.

"నాగవమ్ములలో గవమ్ము చేర్చితాను
మోయలేక మోయలేక మూల్గినాను"

—నారాయణరెడ్డి.

సమానంగా కలిసి పోకపోతే ఒకరి నాదంతో ఇంకో నాదం పొందుకోడానికి కుదరదు. ఇది సమకాలికులైన మర్ఫీ గాధానువ్యక్తిని అనుకరించబోయి వారిని గూర్చి నారాయణరెడ్డి చెబుతాడు. అయితేలోని ఉద్వేగం ఈయనలో లేనట్లు కనిపిస్తుంది గాని ఉదాత్తత ఆకాశాన్ని దాటుతుంది.

"ఎగసిపోవు స్వర్గమ్ముల బిగియఁబట్టి
ఆకాశం అవతల తల ఎత్తినాను" —నారాయణరెడ్డి.

"విరిగిపోవు స్వప్నమ్ముల వెంటదూకి
లోకం లోతులలోనికి కాలూనినాను" —నారాయణరెడ్డి.

"నన్నిలా పక్షిలా ఎగురనీండి నాపై తేపకు వేలు చూపకండి
ఏనాడూ నేను మేడిపండునుగాను ఈనాటికీ అద్దంలా వున్నాను"
—నారాయణరెడ్డి.

"గుండెపై భారంలా పయ్యెదవుంది అది విడల్చి........"
—నారాయణరెడ్డి.

"ఎరల గొంతులందె ఉరికె గాలం
ఒరలోపల మురిగెను కరవాలం" —నారాయణరెడ్డి.

ఒరలోనే మురిగిపోయిన కరవాలం అంటే అటంబాంబు. అటంబాంబు అని ఎట్లా స్ఫురిస్తుందీ అంటే, అటంబాంబును గురించి—అలా అడిగేవారికి ఏమీ తెలియదన్నమాట. ఏ కొంత తెలిసినా "ఒరలోపల మురిగెను కరవాలం" అంటే అటంబాంబు అనీ—అది ఎన్నటూ వాడబడదనీ లోకం శాంతిని అర్జించుకొంటుందనీ చెప్పడానికి "ఒరలో మురిగిన కరవాలాన్ని" బొమ్మగీసి మనకు చూపిస్తున్నారు నారాయణరెడ్డి. ఇదీ నవ కల్పన. అనిసెట్టి, రమణారెడ్డి మున్నగువారి రచనల్లో కొల్లలుగా నవకల్పనలు కనిపిస్తాయి అవి మనకు నవ సమాజం, నవజాగృతి, నవనాగరకత, నవజగత్తును గూర్చి స్ఫుటమైన చిత్రాలను గీసి చూపిస్తాయి. పసిపిల్లలకు బొమ్మగీసి చూపితే ఎంత సులభంగా మనం చెప్పదలచుకున్న విషయం కనబడుతుందో అలా ఇంకా అజ్ఞానంలో వున్న మనకు ఋషులవంటి కవులు మాట బొమ్మల్తో నవత్వాన్ని ప్రబోధిస్తున్నారు. మాఘుడన్నట్లు—

"క్షణేక్షణే యన్నవతా ముపైతి తదేవరూపం రమణీయతాయాః"
"నవతిక్షణేక్షణే నూతనైర్వైచిత్ర్యైర్జగన్త్యా నూత్రయాస్థి"
—(ధ్వన్యాలోక లోచనం)

'నవ' అంటే ఏమిటి? క్షణంక్షణం నూతన వైచిత్ర్యాలను నూత్నీకరించడం-కాదూ మరి?

అన్నట్టు నేను ఇంతసేపూ 'బైరాగి'ని గూర్చి చెప్పడంమరిచాను. విచిత్రమైన మాట బొమ్మల్ని కల్పించడంలో ఆయన దక్షుడు.

"నిరశాందోళిత మానవ హృదయంలో
పిరికివాని భీతిలోన, వీరుని అభయంలో

ఆశలో, నిరాశలోన తృప్తిలో దురాశలోన
విరిసిన పుష్పాల సువాసనతో
కవి గాయక ప్రేమికజన సకల శిల్పి సౌందర్యోపాసనలో
నాట్యాంగన విన్యాసంలో. యోగిజనుల సన్యాసములో
ఉరికొక్కె విప్లవ కారుని అంతిమ దరహాసంలో
అనేక స్వరూపాల శతజీవిత తరంగాల
నురుగు నవ్వు దివ్వెల్లో వెలుగుతుంది ఒకే జ్యోతి!''

ఈ గేయఖండం నవకల్పనల సూత్రీకరణకు ఉత్తమ నిదర్శనం. ఈయన తన గేయాల్లో చూపించిన వైచిత్రి ఈమధ్య ఎవ్వరూ కనపరచలేదని చెప్పాలి. "చూరి లోని గొంతుకలు''లో—

"మానవ మేధస్సుల మొగ్గలిడిన సిగ్గరి మిణుగురు వెలుగులు
నిగ్గుగల మెరుపు కొరుగుధైర్య ఓడల దివ్వెల వరుసలు
ప్రశాంత కుటీరాల సిబ్బల దీప కాంతులు
చిత్తడినేల కనలి కదుపుల విరిల భాస్వర కాంతులు
చంచల నయన కాంతులు ఎన్నో ఉన్నాయి కాని చీకటికి చలనంలేదు''

—బైరాగి

"చీకటి చలన మెరుగదు లక్షల నక్షత్రాలు సూర్య చంద్రులు''

—బైరాగి

"శారీరిక చిహ్నాలై విరిగిన చక్రాలు త్రోవనిండా
ముళ్ళపొద నలంకరించినది జెండా''

—బైరాగి

"భూగర్భ నాగరికతల మిగిలిన గురుతు వరుగు దొడు,
ఎక్కడ వున్నాయి రోమ్, బ్యాబిలోన్, ఇంద్రప్రస్థం''

—బైరాగి

"అంధకార సాగరాన పయనించిన ఓడల గురుతు లుండవు,
వల్లకాటి వాకిట నాటిన మొక్కలు పండవు.

—బైరాగి

"ఉన్నది ప్రతి హృదయంలో గోరి ఒకటి పాడె ఒకటి పుర్రె ఒకటి
పది కొమ్ముల పుర్రె ఒకటి పుర్రెలో తొర్ర ఒకటి
తొర్రలో ముద్ర ఒట్టు ఒకటి, ఏది తుదకు త్రోవ?
ఎక్కడుంది చీకటులను దాటించే త్రోవ?''

—బైరాగి

ఈ తుది "ఉన్నది ప్రతి హృదయంలో గోరి ఒకటి'' అన్న గేయ శకలంలో వెలుతురు ఎలా వస్తుంది వెతుకుతున్నాడు. పైన అంతా చీకటికి ఆకారం

కల్పించాడు. అసలు చీకటికి రంగే తప్ప ఆకారం లేదు, రూపు లేదు. రూపు కల్పించాడు బైరాగి. రూపు తెలిస్తేగాని దాని గుండె కనిపెట్టి దెబ్బ కొట్టలేం. ఆ తరువాత బుర్రు పిట్ట మన హృదయంలో వుందని బోధించాడు. బోధించడం కాక చూపించాడు కూడా. అది పైకి ఎగిసితే వెలుగు. ఎగిసే మార్గం వెదికితే చీకటులను దాటించే నావ అక్కడ దొరుకుతుంది అంటాడు. శాస్త్రజ్ఞులకూ, కవులకూ ధ్యేయం ఇదే. దీనికై కృషి సాగుతుంది. ఈ కృషిని సాగించడం కవి పని. దీన్ని జనానికి చూపడం కవి పని. ఇవన్నీ వెనక ఋషులు చేసే వారు. ఈనాడు నవకవులు చేస్తున్నారు. వారిని నవకవులు అనండి ఉదయ కవులనండి, అభ్యుదయ కవులనండి, ప్రగతి శీలురు, పురోగాములు అనండి, ఏమన్నా కవులు వీరే, వీరి కల్పనలే నవకల్పనలు. ఆధునికుల రచనల్ని 'ప్రాపగాండా' గేయాలంటారు కొందరు. కొందరు 'ప్రాపగాండా' గీతాలు వ్రాస్తున్నారు. వాటికి కల్పనా అక్కరలేదు. నవ్యత్వం అక్కరలేదు. తమ 'దేవుళ్ళ' ఆదేశాలే వాళ్ళకు నమస్తం. అసలు వాళ్ళ గీతాల్ని మనం కవిత్వమే అనలేము. కవి సత్యాల్ని ఎత్తి వక్కాణించగలడు. కాని పాక్షిక సత్యాలను, పాక్షికాభిప్రాయాలను ప్రచారంలోకి తేలేడు. అదే కవికి రాజకీయవాదికీ తేడా. ఇతడు మంచివాడు, ఇతడు చెడ్డవాడు అని చూపడం సులభం, కాని మంచివానిలో మంచి సంపూర్ణకృతిని ఇవ్వడం రామాయణం రాయడమంత పని. అసలు రామాయణం అంతే కదా. రావణాసురుడు వట్టి దుర్మార్గుడు, వాడికన్నా చెడ్డవాడు లేడు అని వాల్మీకి చెబితే లోకం నమ్మదనా? నమ్ముతుంది, కాని వాడి చెడుకు ఆకారం కట్టి చూపిస్తే లోకం వాణ్ని తరతరాలకూ క్షమించదు. ఆ సాధనకై అంత శ్రమ పడ్డాడు వాల్మీకి. కుబేరుని (ధనరాజు) క్రూర హృదయాన్ని బొమ్మ కట్టి చూపడానికి కాళిదాసు యక్షుడికన్న కోటిరెట్లు ఎక్కువ బాధపడి మేఘదూత రాసేడు. "అటంబాంబు, అటంబాంబు" అని అంతా అరుస్తారుగాని 'ఇది రాచపుండు అమెరికా వీపున. దీన్ని మన వీపుకు ఎక్కనీయరాదు" అని 'అరగాం'వలె ఎవరన్నారు. "ఇది చెమట కురుపులా కనిపిస్తుంది దురద పెస్తుంది, హాయిగా వుంటుంది, రేపు మన్ని తింటుంది" అంటాడు 'అరగాం'.

నవ కల్పన అందరివల్లా అయేది కాదు. వ్యుత్పన్నులమనీ, సకల శాస్త్ర విశారదులమనీ చెప్పుకొనే ఆచార్యులవల్ల అసలు కాదు. దీనికి రక్తంలో పుట్టాలి ప్రతిభ; నరనరంలో పుట్టాలి ప్రతిభ. ఇది సాధించడానికైనా తపస్సు కావాలి. హృదయాన్ని కొవ్వు వత్తిగా వెలిగించాలి రెండు వైపులా.

కవిత

శరత్పురంధ్రి

శ్రీ మందా రామిరెడ్డి

యౌవనమున నిరర్థక జీవనమును
గడపువారంలో నే నొకతను. ఎట్లు
గడుపజాలుదు చలిరేళ్ల గడగడలను
నీయ ! బదులిమ్ము కావంత సంతసమ్ము.

నగుమొగ చారికలతో మిగుల అర్ధముకు చుం
బింపవచ్చిన ప్రతిబింబమట్లు
సోమరిపాటున సోకు కుమ్మరిన దాగు
మూతిలాగెడి స్వప్నముద్రలట్లు
తనవన్నెకాని అక్కఱనవబోయి పడుటకు
తిరిపెమి 'పరకీయ' తలపులట్లు
వైయాకరణుని బిచ్చి సూత్రభాషలో
బందమై తంత్రాను భావమటు

సంతసీజ్యోత్స్నయం దగుపడు మసక మ
సక బయలులో శరన్మేఘ శకలమట్లు
మామకహృదంతరమ్మును మసలుకొనియె
చెప్పగా నోటికందని చేష్టయొకటి.

చూపులలోన పొలన దపోరయువాగము నావరించి, బా
గా నయిమేయుగా, నిదురగాపెకి మాపుల. క్రొత్తక్రొత్త నా
కాన్పరపుంజన్వల్; మరల జ్ఞప్తికిదెమ్మనుచుండె, నేటికి
దాపుడు నల్ల శల్యమదశల్ పుకిలించెని కమ్మానవల్.

మరికరెత్తు క్రౌంచరంపు సెందుకు నివ్వగవీక. పేది వి
[illegible]

న్నెదుల పూజపేయుటకు నెంచి పిఱుందకువచ్చు ప్రేమ పూ
జారిని మల్లిమాడుము ప్రసన్నత వ్రాలిన రెప్ప లార్చుచున్.

చల్లని మంచుతుంపరల జల్లెదఁ జైదిరి కార్తికీయ జ్యో
త్స్నల్లిఁకాశీధియందు భక్తాపహ నా దవదల్ దదెత్తిమే
నెల్లను దల్వగమ్మె వికసిద్దుర యేక్రియుదట్టు సీతుపె
న్వెల్లివి దోగితిన్ పొదుగవే సను పీ విరి కౌగిలింతలన్.

కవిత

రామప్ప గుళ్ళు

శ్రీ చొక్కైటి నృసింహశర్మ

కాకతి గణపతి కాల శిల్పములకు
నాలవాలములు రామప్పగుళ్లు
జాయసేనాని యశఃకాంతి భంగిమ
కాటఁబట్టును రామప్పగుళ్ళు
కాట చమూపతి కట్టడములవి
చెప్ప మూగగను రామప్పగుళ్ళు
చేతనాహీనమై చేతనాత్మఁ నార్త
నట్టిట్టు కదపు రామప్పగుళ్ళు.

శిలల వనరూపతఁ గిగ సులిని మలచి
చెలువు చిమ్మెను నాల భంజిఁ గూర్చి
కీర్తి పొందిన శిల్పి కే్ష్రమనగ
నొప్పు పాలముపేట రామప్పగుళ్ళు.

నవయౌవనములను కదిపితి
నవ్వురా! కంజాతగర్వ పరివస్పురింపన్.
నవ్వులాడు కోందనరిగ
నవలింగ శిలల విగ్రహంబుల శిల్పి!

గల్పిక

"సాహస కృత్యాలు"

శ్రీ ప్రకృతి

చినిగిన ఖద్దరుపంచె చిరుగులు కనిపించకుండా పంచెముడిచి కట్టుకొని లాల్చీ భుజాలపైనా, వీపుమీదా చిరుగులు కన్పించకుండా కప్పుకున్న చాలీ చాలని పై పంచెను అటూ యిటూ సర్దుకుంటూ గడప దాటబోతూన్న వర్మ బి. ఏ., బి. యిడి. తన వీపు వెనకాలే—'బియ్యం యీపూటతో నిండుకున్నవి, తేవాలండీ' అనే మాట వినపడేసరికి గుండె గుభేలుమని- 'ఊఁ-నరేలే! స్కూలు నుంచీ రానీ!' అనేసి వెనక్కైనా చూడకుండా గబగబా పరుగెత్తాడు.

స్కూలుకి టైమైంది- పోవాలి త్వరగా...అనుకుంటూ మాసి దుబ్బులా పెరిగివున్న గడ్డాన్ని చేత్తో రాసుకుంటూ త్వరితంగా పోతూన్న వర్మ, బి. ఏ., బి. యిడి తన చెవుల్లో యేవో మాటలు సోకడంవల్ల ఒక్కసారి స్తంభించిపోయి అమాంతం కలల్లోకి వెళ్ళిపోయాడు......

'కందుకూరి వీరేశలింగం!! గుడిపాటి వెంకటచలం!!......' మాటలు వినవచ్చినవైపుకి చూశాడు - ఎవరో తనస్కూల్లో చదువుతూన్న కుర్రాడే; వుండడంటుట్యూ వాడిలావున్నాడు. స్కూలుఫైనలుమీదకి మూడుసార్లనా కనీసం దండయాత్ర చేసివుంటాడు. సంఘ సంస్కరణను గురించీ, వీరేశలింగాన్ని గూర్చీ, చలాన్నిగూర్చీ వ్యాసం గంభీరంగా ఆవేశంతో, ఉద్రేకంతో దంచేస్తున్నాడు; వాడు సంఘసంస్కరణకు పాటుపడతాడట, పెద్ద సంస్కర్త అవుతాడుట అదీ వాడు చెప్పేది!!

"అప్పుడు మేమంతా నీ మెడలో పూలమాలలు వేస్తాంలే..." అన్నాడు వాడి ప్రక్కనున్న ఇంకో బుద్ధిమంతుడు.

'హుఁ!..... బతికుండగా కాదురా - చచ్చిన తరువాతరా అటువంటివి జరగడం; బతికుండగా యెప్పుడూ జరగవు! అన్నాడు మళ్ళీ ఆ వాడిలావున్న కుర్రాడు.

ఆ కుర్రాడికేసి జాలిగాచూసి నవ్వాడు వర్మ.

* * * *

కలల్లోకి వెళ్ళిపోయాడు వర్మ బి. ఏ., బి. యిడి. వర్మకు తను చదువుకున్న రోజులు గుర్తుకొచ్చాయి. ఆనాడు తను కాలేజీలో చదువుతూండగా

రోజుల్లో వీరేశలింగం పంతులుగారి గ్రంథ పరిచయంతో పరిచయమైంది. దాంతోపాటే తలంపోటి సంబంధ మేర్పడింది - అప్పుడే అనుకున్నాడు తనో సంస్కర్తను కావాలని!! ఏమైనాసరే - నేనో సంస్కర్తను కావాలి; యీ సమాజంలోవున్న లోటుపాట్లను సవరించి, తప్పుదారిలో నడుస్తూన్న యీ సమాజాన్ని సరైన పంథాలో నడిపించాలి. అని మళ్ళీ మళ్ళీ దృఢంగా అనుకుంటూ వచ్చాడు తను—" 1. ఈ సమాజంలో బాల్య వివాహాలు యింకా జరుగుతూనే వున్నవి. అవి జరగకుండా చూడాలి. 2. వితంతు వివాహాలు జరగడం నేటికీ అరుదే; వాటిని విరివిగా జరిపించాలి. లేకపోతే యీ ఆడపిల్లలంతా డబ్బున్న మోతుబరి రాడీ కరాళ్ళపాలై నాశనమౌతున్నారు. 3. వర్ణాంతర వివాహాలు జరిగేలా చూడాలి. లేకపోతే మనుష్యుల్లో కులమతతత్వ విభేదాలు పెచ్చుపెరిగి సమాజం దుర్గతిపాలై పోతుంది. 4. సమాజంలో స్త్రీకి పురుషుడితోపాటు అన్నిరంగాలలోనూ సమాన ప్రతిపత్తి సంపాదించి పెట్టాలి. 5. యువతీ యువకులకు వొకరిపై ఇంకొకరి యిష్టంలేకుండానే పెళ్ళిళ్ళు జరుగుతున్నై. అందువల్లనే నూటికి 99.9 పాళ్ళు దాంపత్యాలు సుఖవంతం కావడంలేదు. కనుక అలా జరగనియకూడదు. అయినా యువతీయువకులమధ్య ప్రేమలేని పెళ్ళి వ్యభిచారంతో సమానం......" యిలాగే - తను సంస్కర్తగా, తన జీవితంలో సాధించవలసిన విషయాలను వరుసవారీగా సీరియల్‌గా అంకెలతోసహా వ్రాసుకుని, యేకారణాలచేతనైనా వీటిలో యేవొక్కటైనా మర్చిపోతానన్న భయంతో పదేపదే ప్రతిరోజూ మననం చేస్తూండేవాడు వర్మ బి. ఏ.

అప్పటికింకా అతనికి పెళ్ళికాలేదు. యూనివర్శిటీ చదువులు పూర్తి కావచ్చే రోజులవి. జీవితంలో ప్రవేశించడం సంస్కర్తగా ప్రవేశించాలనుకున్నాడు గనుక దానికి నాందీప్రస్తావనగా; తను వర్ణాంతర వివాహం చేసుకోవాలనుకున్నాడు. తన మనసులోనిమాటను అందుకుతగిన మిత్రుడితో చెప్పాడు. వర్మ బి. ఏ. కు తన చెల్లెల్నిప్పించడంలో ఆ మిత్రుడికి తమ పిల్ల నివ్వడంలో అతని తల్లిదండ్రులకు యేమీ అభ్యంతరం లేకపోయిందిగానీ, "తనంతటానుగా నాకు నీ పిల్లనియ్యి వర్ణాంతరమైనా నాకు యిబ్బందిలేదు, కట్నాలఆశలు లేని వాణ్ణి" అంటూ తయారైన యీ వర్మ బి. ఏ. తీరూ, దారీ యేమిటో బోధపడక వాళ్ళు అయిష్టత చూపారు. ఇందువల్ల వర్మలో యేవిధమైన వికారం కలగలేదు. 'పోనీ యీ అమ్మాయిని కాకపోతే మరో అమ్మాయిని వర్ణాంతర వివాహం చేసుకుంటాను' అనుకున్నాడు.

ఎలా తెల్సిందోగానీ యీ విషయం పరీక్షలు వ్రాసేసి యింటికి తిరిగి వచ్చిన వర్మను అడిగారు అతని తల్లిదండ్రులు. పాపం! వర్మ యేమీ అబద్ధం చెప్పలేదు - తను యేవిధంగా సంస్కర్తను కావాలనుకుంటున్నాడో అన్ని విషయాలూ చెప్పేశాడు తల్లిదండ్రులతో. 'లాభంలేదు? యింక ఆలస్యం చేశామంటే పాడైపోతాడు - పెళ్ళి చేసెయ్యాలి' అనుకొన్నారు అతని తల్లిదండ్రులు. వెంటనే సాంప్రదాయకమైన దగ్గరి కుటుంబంలో కన్నెపడుచును తెచ్చి పెళ్ళియేర్పాట్లు సాగించారు. "డామిట్! ఏమిటిదంతా- నేను రిఫార్మర్ని; వీరేశలింగం, చలం నా గురువులు. వాళ్ళ అడుగుజాడల్లోనే నడవాలి. మరో కులంలో పిల్లని, రజస్వలైనదాన్ని, అందులో వుద్యోగంచేసేదాన్ని నేను పెళ్ళి చేసుకోవాలి" అంటూ పట్టుబట్టాడు వర్మ. అతని తల్లిదండ్రులు యెంతగానో బ్రతిమిలాడి, నలుగురిచేత చెప్పించి చూశారు ఊహూ—లాభంలేకపోయింది.

ఎంతోమంది- సంస్కరణపై లగ్నంచేసివుంచిన తనదృష్టిని పక్కదారులకు మళ్ళించడానికి అనేక ప్రయత్నాలుచేసి విఫలులుకావడంచూసి, అంతకు మునుపునుంచీ 'ఏదో సాహసకృత్యాలు చేయాలి! సాహసకార్యాలేవైనా చేయాలి!! తప్పకుండా చేయాలి!!!' అనుకుంటూ వస్తున్న వర్మ అభిప్రాయాలు మరింత బలపడ్డాయి.

కానీ- సామదానోపాయాలకు లొంగని తమ కొడుకుపై తల్లిదండ్రులు భేద దండోపాయాలు వుపయోగించేసరికి వర్మ లొంగుబాటులోకిరాక తప్పలేదు. అంతవరకూ తనమాట వినకండా బిగుసుకుపోయి కూర్చున్న కొడుకుతో 'యీ ఆస్తి అంతా నా స్వార్జితం, నా యెదురు చెప్పావంటే నీకు కానీకూడా దక్కదు. మెదలకండా నే చెప్పినట్టువిని యీ పెళ్ళికి వొప్పుకుంటావా సరేసరి, లేకపోతే యీ క్షణంనుంచే నీదారినువ్వు చూసుకోవాల్సివుంటుంది' అన్నాడు అతని తండ్రి. తరువాత మూడు పగళ్ళు, మూడు రాత్రిళ్ళు తలుపులు బిడాయించుకు కూర్చుని ఆలోచించాడు వర్మ. 'చేతిలో కానీలేకుండా తనకాళ్ళ మీద తాను నిలబడడానికైనా సరైన స్థోమతలేకుండా తనుబ్రతుక యేంచేసేట్టు!! ఏం సంస్కరణ చేసేట్టు!! అనిపించి ఆ పెళ్ళికి వొప్పుకున్నాడు.

అదేమిటోగానీ పెళ్ళై పెళ్ళాం యింటి కాపురాని కొచ్చిందో లేదోగానీ- వీరేశలింగాన్ని, చలాన్ని పూర్తిగా మర్చిపోయాడు వర్మ బి.ఏ. బి.యిడి. కాలక్రమేణా అరడజనుపైచిలుకు పిల్లల్నికని ఆ బి.ఏ., బి.యిడి. క్వాలిఫికేషన్‌తో బడిపంతులు వుద్యోగం చేసుకుంటూ కాలం గడుపుతున్నాడు వర్మ.

* * * *

పది సంవత్సరాలు దాటాయి. ఒకనాడు బడిపంతులు వర్మ ఆదారంటే పోతూ తలెత్తాడు అప్రియత్నంగా. ఎరో తనకంటే కుర్రాడే తనవైపే చూస్తూ వెడుతున్నాడు, రెండుక్షణాలు అలా ఆలోచించగానే గుర్తొచ్చింది. అతను యెవరో కాదు; కాబోయే సంస్కర్త - ఆ కాడిలావుండే కుర్రాడు; స్కూలుఫైనలు నాల్గోసారి పాసయ్యాడు - ఆనాడు తను స్కూలుకు కంగారుగా పోతూంటే సంఘ సంస్కరణనుగురించి మాట్లాడిన కుర్రాడే యీ కుర్రాడు. ఇప్పటికి బాగా యెదిగాడు. 'ఏం చేస్తున్నాడో...' పిల్చి అడిగాడు వర్మ. 'ఏం చేస్తున్నావయ్యా యిప్పుడూ?'

"నేనాండీ మేస్టారూ! నేనూ—నేను బేసిక్ ట్రైనింగై టీచరుగా పని చేస్తున్నా."

'అహాఁ-అలాగా!... ఏమైనా పిల్లలా! అన్నట్లు పెళ్ళయిందా?'

"అయిందండి—నలుగురు."

'నీ భార్య ఏమైనా వుద్యోగం చేస్తుందా?'

అడగాలనుకున్న ప్రశ్నే అది - అసలు పిల్చిందికూడా అందుకే.

"ఉహుఁ! లేదండీ—ఇప్పుడానాడవలేం లేవండీ - ఏదో యిలా బతికుంటేచాలు మాష్టారూ" అన్నాడు శిష్యుడు.

"కలూపారు గురువుగారు.........."



ఆంధ్రభాష - ఆంధ్రరాష్ట్రము

శ్రీ మోటూరి సత్యనారాయణ

ఆంధ్ర రాష్ట్రస్థాపనంతో ఆంధ్ర భాషకు ఒక గౌరవస్థానం ఏర్పడినది. భారతీయ సంవిధానంలో నమోదుపరుపబడిన ముఖ్యమైన 12 ప్రాంతీయ భాషల లోనూ ఒక్క తెలుగు, మరాఠీలకు తప్ప మిగత అన్ని భాషలకూ రాజ్యాశ్రయం ఇదివరకే లభించినది. హిందీ భాషకు ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యభారత్, వింధ్యప్రదేశ్, భోపాల్, ఢిల్లీ, అజ్మీర్ రాజ్యాలు వున్నాయి. అస్సామీ, ఒరియా భాషలకు ప్రత్యేకంగా రాష్ట్రాలు వున్నాయి. కన్నడ భాషకు మైసూరు, మలయాళానికి తిరువాంకూరు-కొచ్చిన్ ఇదివరకే వున్నాయి. మద్రాసురాజ్య పాలకంలో ఇకమీద తమిళంకూడా ఎక్కువ అభివృద్ధిలోకి రాగలదు. సౌరాష్ట్రం, కచ్ఛరాజ్యాల ప్రాపకంలో గుజరాతీ, జమ్మూ కాశ్మీరు లలో కాశ్మీరీ అభివృద్ధి పొందగలవు. స్వదేశ సంస్థానాలు వున్నందువల్లనూ, మొన్న మొన్నటివరకూ రాజుల, రాజ్యాల ప్రాపకం వున్నందువల్లనూ, మరాఠీ భాషకూడా భారతీయ భాషలలో ఉత్కృష్ట స్థానాన్ని పొందింది. పంజాబీ భాష స్వతంత్రించి వుండడమా లేక హిందీలో కలిసిపోవడమా అన్నది ఇంకా వివాద విషయంగానే వున్నది. కొన్నాళ్ళలో పంజాబుకు కూడా ప్రత్యేక రాజ్యం వచ్చి తీరుతుందని మనం నమ్మవచ్చును.

12 లక్షల 50 వేల చ. మైళ్ళలో వ్యాపించియున్న మన దేశంలో సుమారు 36 కోట్ల మంది నివసిస్తున్నారు. వీరితరపున మన ప్రతినిధులు హిందీ, తెలుగు, మరాఠీ, తమిళం, బెంగాలీ, కన్నడం, పంజాబీ, ఒరియా, మలయాళం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ భాషలను దేశభాషలుగా ఒప్పుకొనియున్నారు. వీటితోపాటు సంస్కృతము, ఉరుదూలను చేర్చి భారతీయ సంవిధానంలో అష్టమ అనుసూచిని పొందుపరచి యున్నారు.

భారత భూమిలో భాషాధారకమైన రాష్ట్రాలు వుండాలని ఆందోళన చేసినవారిలో ఆంధ్రులు ప్రథములు. 40 సంవత్సరాల క్రిందట ప్రారంభించిన ఈ ఆందోళన హిందూ దేశంలోని భాషా, సాహిత్య, విజ్ఞానారాధకుల దృష్టిని భాషలమీదకు మరల్చింది. దాని ఫలితంగా బీహారు, ఒరిస్సా, సింధు ప్రాంత వాసులకు రాష్ట్రాలు లభించినాయి. ఈ రాష్ట్రాలు ఏర్పడినందువల్ల బెంగాలుకు ప్రత్యేక రాష్ట్రం లభించి, బీహారుకు హిందీని తమ భాషగా నిర్ణయించుకొనే

అవకాశం ఏర్పడింది. హిందీని తమ భాషగా స్వీకరించి తమ రాజ్యంలో తమ తమ కార్యాలకు మాధ్యమంగా పెట్టుకోబోయే ఔత్తరాహులలో కూడా భాషా భేదాలు, ప్రాంత భేదాలు, ప్రదేశ ఉపభాషా భేదాలు లేకపోలేదు. అయి నప్పటికీ సార్వదేశిక దృష్టిలోనూ, చిన్నచిన్న ఉపభాషా భేదాలు తలయెత్తి పరస్పరంగా కలహించుకొనేపరిస్థితులను తగ్గించుకొనడం కోసమూ మైథిలీ, అవధీ, వజ్రిభాష, రాజస్థానీ, బుందేలీ, ఛత్తీసగఢ్, పర్వతీయ భాషలు మొదలగు వేరువేరు తరగతుల చిన్నచిన్న భాషలకన్నిటికి స్వస్తిచెప్పి దేశంలో జరుగు తున్న జాతీయాందోళనను పూర్తిగా ఉపయోగించుకొని సుమారు 16 కోట్ల జనసంఖ్య గల, 5లక్షల చతురపు మైళ్ళ విస్తీర్ణం గల రాష్ట్రాన్ని హిందీభాషకు సంక్రమించేటట్టుగా చేసుకున్నారు. ఈ హిందీ భాషను దేశం అంతా వ్యాపింప చేసి. ఏవిధంగా ఉత్తర దేశంలో, ఉపభాషలను సమయింపచేసినారో అదేవిధంగా ఇతర ప్రాదేశిక భాషలకు కూడా స్వస్తిచెప్పాలనేవారు, జాతీయ దృష్టి పేరుతో రాజకీయ స్వార్థము గలవారు కొందరు ఇప్పటికి లేకపోలేదు. ఇది భాషా దురభిమానంగా కేకెత్తిన మనోవృత్తి. ఇట్టి మనోవృత్తి వివేకవంతమై నట్టిదిగాని, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుకూలమైనట్టిదిగాని కాదు. ఇట్టి వివాదానికిగాని, భాషా దురభిమానానికిగాని, తావులేదని భారతీయ సంవిధానం స్పష్టంగా నిర్ణయించింది.

గత 50 సంవత్సరాలనుండి సాంఘికంగానూ, సాంస్కృతికంగానూ భార తీయ భాషలు పొందిన అభివృద్ధిని పరిశీలించిచూస్తే సముద్రతీరస్థమైన భాష లన్నీ-అనగా బెంగాలీ, ఒరియా, తెలుగు, అరవం, మళయాళం, కన్నడం, మరాఠీ, గుజరాతీ భాషలు-మిగత భాషలకు అగ్రగాములుగా వున్నాయని చెప్పవచ్చు. ఈ భాషలను హిందీయొక్క ఉపభాషలతోగాని, హిందీభాషతో గాని పోల్చిచూస్తే అంతకంటె ఎక్కువ ప్రాచీనమైనవి, సర్వాంగ సుందరమైనవి. ఈ భాషలను పోషించుటకు ఎంతోమంది రాజులు, మహారాజులు, మహాకవులు, పండితులు పాటుపడ్డారు. తమ తమ ప్రాదేశిక, ధార్మిక, సాంస్కృతిక, నైతిక, ఆర్థిక, రాజనైతిక జీవనమునకు ప్రధానాధారంగానూ, ప్రాథమికావసరంగానూ ఉపయోగపడేటట్లు ఈ భాషలను వృద్ధిచేసి, తమ తమ సంతానానికి బహూకరించి పోయినారు. అందువల్ల ఈ దేశములో జాతీయదృష్ట్యా ఇంత అభివృద్ధిలోకి వచ్చిన సార్వదేశికకార్యకలాపాలు బలవత్తరమైన ప్రాదేశిక భాషలను రూపుమాపడంగాని ఉపేక్షించడంగాని జరుగలేదు. జరుగదు. మన నిత్యనైమిత్తిక

వ్యవహారములకు తోడ్పడడమే కాకుండా మన భాషలు బౌద్ధికవికాసానికీ, మానసికానందానికీ, చైతన్యోత్తేజనానికీ, భావప్రకటనకూ, సజీవమైన రససంచార, రససామరస్యములకూ ఎంతో అవసరముగదా! ప్రజావాణిని మార్చే పని ఎవ్వరూ చేయలేరు. అసంభవమైన ఈ కార్యాన్ని సాధించవలెనని భగీరథ ప్రయత్నంచేసి కూడా మొగలులు, ఆంగ్లేయులు విఫలురైనారు. అందుచేత మన దేశ ప్రస్తుత కర్తవ్యము ప్రాంతీయ భాషలయొక్క స్థితిని బలపర్చడం, వాటి సహాయంతో సార్వదేశిక భాషను రూపొందించడం, ప్రాదేశిక అవసరాలు తీరే నిమిత్తమై దానిని సమృద్ధపరచి ఉపయోగించుకొనడం, తద్ద్వారా ప్రాదేశిక, సార్వదేశిక భాషల మధ్య సామరస్యాన్ని కలిగించడం అయిఉన్నది.

మనదేశ ప్రాచీన నాగరికతనూ, విజ్ఞానాన్ని పరిశీలించి, పరిశోధించి చూస్తే అనాదికాలంనుండీ మనదేశంలో ఒక సార్వదేశిక భాషద్వారా మన కార్యకలాపాలు జరిగినట్లుగా దృష్టిపడుతుంది. అప్పటి పరిస్థితుల ననుసరించి, అవసరాలనుబట్టి ఆయాభాషలు ఏర్పడ్డాయి. బౌద్ధధర్మ ప్రచారంకోసం ఏర్పడ్డ పాళీభాష, జైనులకు కరదీపికగా నుండిన అర్ధమాగధి, నలుమూలలనూ వేద వేదాంగ సారాలను వ్యాపింపచేసిన సంస్కృతము, భారతభూమి నంతటినీ ఏకచ్ఛత్రచ్ఛాయ క్రిందకు తెచ్చి విశాల సామ్రాజ్యాన్ని నిర్మించడానికి విశ్వ ప్రయత్నంచేసి విఫలురైన మొగలుల ఉర్దూ, అప్పటి అవసరాలనుబట్టి పెరిగి పెద్దవైనప్పటికీ, ప్రతినిత్యమూ పరివర్తనపొందే పరిస్థితులను ఎదుర్కొనలేక మన ప్రాచీన ఇతిహాసపు పుటలలో మరుగుపడిపోయినవని ఈ భాషల చరిత్ర మనకు ఉద్బోధిస్తున్నది. రాజకీయానికి మనకు మతసంప్రదాయం ఆధారంగా వున్నప్పుడు మన మతవాఙ్మయం పెరిగింది. రాజకీయానికి భుజబలమే ఎక్కువ అవలంబనంగా వున్నప్పుడు రాజకీయసాహిత్యం పెరిగింది. కాని, ఈ మత సాహిత్యం, రాజకీయ సాహిత్యం - అంతా ఏ కొద్దిమంది బుద్ధిజీవులకో సంక్రమిస్తూ వచ్చినందువల్ల ప్రజలలో పాదుకొనలేక పోయింది. మనకు ఇంతవరకూ పాలకులుగా వున్న ఆంగ్లేయులు తమ భాషను బలాత్కారంగా ప్రవేశపెట్టి సార్వదేశికైక్యతకు దోహదమిచ్చే మన ప్రాచీన సాహిత్యాన్ని, భాషలను పూర్తిగా అరికట్టడమే కాకుండా, వాటిని మనకు దూరంచేశారు. ఆంగ్లేయం కూడా మన దగ్గరనుంచి కొద్దిరోజులలో సెలవు పుచ్చుకొనక తప్పదు. ఈ ఆంగ్లేయులు మన దేశానికి చేసిన ద్రోహమువల్ల మన పూర్వీకులు మనకిచ్చిన విజ్ఞానము, సంస్కారము, సాహిత్యము, మొదలగునవి మనకు దూరమైపోయినవి.

అందుచేత మనకు దూరమైన మన సాంస్కృతిక వాతావరణాన్ని ఒకసారి పరిశీలించి అవగాహన చేసుకోనడం అవసరం. భాషల విషయంలో ఇప్పుడు ఏర్పడిన క్లిష్టపరిస్థితులు పూర్వంకూడా ఎన్నోసారులు మనదేశంలో ఏర్పడి యుండవలసినదేగదా! ధైర్య స్థైర్యాలతోనూ, వివేకంతోనూ ఆ పరిస్థితులను మన పూర్వీకులు ఎదుర్కొని యుండవలయునుగదా! ప్రకాండ పండితుల, వివేక ధనులైన ప్రజానాయకుల సహాయంతో ప్రజా జీవనానికీ, ప్రజానమైక్యతకూ కావలసిన కార్యకలాపాలను కొనసాగించి యుండవలయునుగదా! లేకున్న సర్వసంపన్నమూ, సమృద్ధమునైన సంస్కృత భాష మనకు లభించియుండేది కాదు. భారతీయ ప్రాకృత భాషల నాధారపరచుకొని ధ్వనులను, శబ్దములను, వ్యాకరణమును, వర్గమూలను పండిత సహాయంతో పరిష్కరించిన పాణిని మహాఋషి మనదేశంలో పుట్టియుండేవాడు కాదు. భారతీయ భాషలలోనున్న అన్ని శబ్దాలనూ పంచయించేసి వర్గీకరణమొనర్చి, ఛందోబద్ధం చేసి తరతరాల వారికి భారతీయ భాషలను కరతలామలకం చేసిన అమరసింహుని అమరకోశము మనకు లభించి యుండేదికాదు. అమరసింహుని ఈ పర్యాయ వాచకకోశమును పోలిన కోశము ప్రాచీన అర్వాచీన భాషలలో ప్రపంచములో ఎక్కడనూ కనబడదు. ఇది మనకు మా పూర్వీకులవల్ల లభించిన సంపద. ఈ సంపదను పురస్కరించుకొని మనం మన భాషా సమస్యను పరిష్కరించుకోవలసిన అవసరం ఉన్నది.

ప్రాచీనయుగానికీ, ఆధునిక యుగానికీ మధ్య ఎంతో భేదం వున్నది. ఇది ప్రజాస్వామిక యుగము. ప్రజలకు అందుబాటులోవుంది అనుదినమూ శ్రవణ గోచరమయ్యే భాషలకు ప్రజాస్వామికంలో ప్రాముఖ్యం వుంటుంది. అందు చేతనే ప్రాదేశిక భాషలు మనకు ప్రాణవాయువు వంటివి. ఇవి మన వైయక్తిక. సామాజిక జీవనానికి మొదటిమెట్టుగా నున్నవి. మన ప్రజలమధ్య ప్రతిదినమూ పెరిగి పరిష్కృతమయ్యే ఈ విజ్ఞానాన్ని విడిచి, ఉత్కృష్ట విజ్ఞానంకోసం అని పెద్దపెద్ద విషయాలను పరిష్కరించబోవడం నేల విడిచి సాముచేసినట్టే! ప్రతిదినం మన నిత్యకార్యకలాపాలు మన ప్రాదేశిక భాషల్లోనే జరిగితీరాలి. ప్రాదేశిక భాషలకు మించిన పనుల నన్నింటినీ మనం సార్వదేశిక భాషలో జరుపుకోవాలి. మన జీవితయాత్రకు కావలసిన ఈ రెండు వాహనాలకు మన శక్త్యనుసారం సంతాలకులుగా వుండడానికి ప్రయత్నం చేయాలి. అప్పుడే మనం వివిధ సమస్యలనూ, పరిస్థితులనూ ఎదుర్కొంటూ, భవిష్యత్తును చూచుకొంటూ

గమ్యస్థానాన్ని చేరుకోగలము. మన మాతృభూమి ఏకైకం, అవిభాజ్యం అనే విశ్వాసంమీద మన లక్ష్యం ఆధారపడి, ప్రపంచంలో మనదేశాన్ని అగ్రగామిగా చేయాలనే దృఢసంకల్పంతో కూడుకొని ఉంది.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి వ్యత్యాసాలను మరచిపోయి, సామ్యాలను మాత్రమే వ్యాపింపజేసే కార్యక్రమం ఉండడం చాలా అవసరం. దానికోసమే మన రాజ్యాంగవిధానంలో సూచింపబడిన 14 భాషలూ తనవేననీ, అందులో తనకు చేతనైనన్ని నేర్వడం తన విద్యుక్త ధర్మమనీ ప్రతి భారతీయుడూ భావించవలెను. ప్రతి ఒక ప్రాదేశిక భాష ఆ ప్రదేశంలో నివసించే ప్రజల సేవకు ఉపయోగపడుతుంది. ప్రతి ప్రాదేశిక భాషాభివృద్ధిని అన్ని భారతీయ భాషల అభివృద్ధిలో ఒక భాగంగా మనం ఎంచుకోవాలి. అందుచేత తెలుగుకు జరిగే అభివృద్ధి అంతా ఇతర భాషలకుకూడా సంక్రమించేట్లూ, ఇతర భాషల అభివృద్ధి తెలుగుకుకూడా అందేట్లూ మనం ప్రయత్నంచేస్తే తెలుగుకూ, సార్వదేశిక భాషకూ అనగా రాజభాషకూ అవినాభావ సంబంధం ఏర్పడి, ప్రాంతీయ వైషమ్యాలవల్ల ఏర్పడే కటుత్వాన్ని మరచిపోయే అవకాశం ఏర్పడుతుంది.

విదేశీయుల అధికారం క్రింద వున్నంతకాలం మనం భాషను కవిత్వానికీ, కావ్యాలకీ, గేయాలకూ, గీతాలకూ మాత్రమే ఉపయోగించుకున్నాము. ఇంతవరకూ మన భాష మన స్వాతంత్ర్యసాధనకు తోడ్పడింది. స్వరాజ్యం వచ్చినపిమ్మట, స్వరాష్ట్రం పొందిన తరువాత మనం ఇంతవరకూ ఆంగ్లాన్ని ఉపయోగించుకొంటూవచ్చిన ప్రతిపనికీ ఆంధ్రభాషనుకూడా ఉపయోగించుకోవలసి వుంటుంది. దేశంలోనుండి ఇంగ్లీషుపోతే దానికిబదులుగా హిందీ వస్తుందని చాలమంది అభిప్రాయం. ప్రస్తుతం ఆంగ్లము ఒక్క అంతర్రాష్ట్రీయ కార్యకలాపాలకే కాకుండా ప్రాంతీయ కార్యకలాపాలకుకూడా ఉపయోగపడుతున్నది. అది మన సాంఘిక, సాంస్కృతిక రంగాలలోకూడ పెనవేసుకొని పోయింది. పరిపాలనారంగంలో ఇంగ్లీషు తప్పుకుంటే పరిపాలనలో పక్షపాతం వస్తుందని నమ్మేవారుకూడా ప్రస్తుతం మనలో చాలమందివున్నారు. వ్యాపార రంగంలోనూ, వార్తా పత్రికా క్షేత్రంలోనూ, చట్టసభల్లో, న్యాయక్షేత్రాల లోనూ ఇంగ్లీషుకున్న స్థానాన్ని తొలగించడం తద్భాషామాత్రాభిజ్ఞులకు అసంతోషంగానే కనపడుతున్నది. ఉన్నతవిద్యాధ్యయనానికీ, శాస్త్రీయవిజ్ఞానానికీ ఇంగ్లీషు లేకపోతే మనం చాలా వెనుకబడిపోతామేమోనని భయం ఇంగ్లీషు వచ్చినవారికీ, రానివారికీ కూడా కల్గడం మనం చూస్తున్నాం. భాషల సాధారణంగా చేసుకొని

రాష్ట్రాలు నిర్మించడంలోని ముఖ్యోద్దేశ్యం ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ప్రజా భాషలో జరిపించవలెనని భావించడమేగదా! ప్రజాప్రతినిధులు ప్రజలభాషలో చట్టనిర్మాణసభలో మాట్లాడినందువల్లనే భాషకు పరిపాలనా సౌలభ్యమునకు అవసరమైన గుణాలు ఏర్పడుతవి. ప్రస్తుతం ఆంగ్లేయ భాషకున్నటువంటి సౌకర్యాలన్నీ క్రమక్రమంగా ఆంధ్రభాషకు కూడ లభిస్తేనేగాని భాషాప్రాతిక రాజ్యాల ఉద్దేశ్యాలు సిద్ధిపొందవు. ఆంగ్లేయభాష ఉపయోగంవల్ల మనకు కలిగిన సౌకర్యాలను గురించి కొంచెం పరిశీలిద్దాం. ముఖ్యంగా ఈ క్రింది గుణాలను మనం ఉపేక్షించలేము:

1. ఇంగ్లీషు రోమన్ లిపిలో వ్రాయబడినందువల్ల రోమన్ లిపిలోవున్న ముద్రణ యంత్రాల సౌకర్యం.
2. శీఘ్రలిపి శీఘ్రంగా పాలకుల, నాయకుల అభిప్రాయాలను వ్రాసుకొని లిపి ముద్రణము చేయగలిగే సంక్షిప్త లేఖన సహాయము.
3. తీగలమీద మాటలను పంపగల విద్యుల్లిపి సహాయం.
4. నిశ్చితమైన అర్థము కలిగిన, విశాలమైన, విస్పష్టమైన పదజాలము.
5. ఎన్నో పేజీల మాటలను త్వరత్వరగా ముద్రించి లక్షలాది కాపీలు ప్రజలకు అందించగలిగిన సౌకర్యంగల పంక్తులతో అక్షరాలను కూర్చే లైనోటైపు.
6. సత్వరంగా అక్షరాలతో భాషనంతటినీ అచ్చువేయగలిగే ముద్రణాలిపి.
7. ఇంగ్లీషును చదివి, వ్రాసి, అది విశ్వాసంతోనూ, అధికారంతోనూ ఆ భాషను ఉపయోగించగలిగే సమాస్త్రాలూ, పాలకులూ.
8. చట్టానికి సంబంధించిన, అధికారాలకు సంబంధించిన న్యాయభాగాలన్నిటినీ స్పష్టంగా తెలుసుకొని ప్రజలకు ప్రభుత్వానికి మధ్యను, ప్రజలకు, ప్రజలకు మధ్యను న్యాయనిర్ణయాలు చేసే న్యాయవాదులూ, న్యాయాలయాలూ.
9. దేశ, విదేశాలనుండి అనుక్షణము మనకు లభించే వార్తలను యథాతథంగా అచ్చువేయగలిగిన అనుకూల్యం.
10. అంతర్రాష్ట్రీయ దృష్టితో విజ్ఞానాన్ని వ్యాపింప చేయవలెనని, ప్రతి పౌరునికీ ఇంగ్లీషు భాషను తప్పనిసరిగా నేర్పితీరవలెనని నమ్మే విద్యావేత్తల వర్గము.
11. సంస్కారాల్లో ఇంగ్లీషు ఇదివరకే పెనవేసుకొని పోయినందువల్ల స్వభాష మీద తిరస్కారము, ఇంగ్లీషుమీద వ్యామోహము.

ఇంగ్లీషును వదలి, తెలుగును ఉపయోగించకొనడానికి అడ్డువచ్చే అంతరాయాలను కొన్నిటిని మాత్రమే పైన పేర్కొనియున్నాను. అన్నిటికంటె గొప్ప అంతరాయము వివేకవంతులైన వివిధ రంగాలలో ప్రజలను నడిపించే నాయకులకు దృఢసంకల్పము లేకపోవడం, సంకల్పమున్నా దానికి తగిన కార్యక్రమం లేకపోవడం.

పైన పేర్కొనబడిన కారణాలని మూడు భాగాలుగా విభజించవచ్చు. (1) లిపికి సంబంధించినవి, (2) భాషకు సంబంధించినవి, (3) భాషను, లిపులను ఉపయోగించే కార్యకర్తలకు సంబంధించినవి. లిపికి సంబంధించినంతవరకూ తెలుగులిపికి లేఖన, ముద్రణ సౌకర్యాలను సమకూర్చడానికి మునుపటివరకూ చేసిన ప్రయత్నాలు శూన్యమని చెప్పవచ్చు. మనకు ప్రస్తుతం దొరికే లేఖనయంత్రము కావలసినంత త్వరితగతి నివ్వదు. ఈ యంత్రమును ఉపయోగకరంగా మార్చుకోవాలంటే మనం ఇంకా ఎన్నో మార్పులు చేయవలసివున్నది. మిగతా భాషలకంటె విలక్షణంగా వత్తులు, కొమ్ములు, అనుస్వారములు, త్వరితగతిని టైపు చేయుటకు సహాయపడకుండేవి. అందువల్ల మనం మన లిపిలో కొన్ని మార్పులను చేసుకొని దానిని యంత్రానుకూలంగా చేసుకొనవలసిన అవసరం వున్నది. కన్నడ లిపికి, తెలుగు లిపికి ఎంతో సామ్యం వున్నది. ఈ మధ్యనే మైసూరు ప్రభుత్వం కన్నడ లిపిలో కొన్ని మార్పులు చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీవారు కొన్ని సూచనలను చేసియున్నారు. మన లిపిని పరిష్కరించడానికి మనం ఈ సూచనలనుకూడా పరిశీలించవచ్చును. రోమను లిపి, తమిళ లిపి, ఇతర లిపులతో పోల్చి చూస్తే తెలుగు ముద్రణము ఎంత కష్టభూయిష్టమైనదో మనకు బోధపడుతుంది. మన ప్రక్కనున్న తమిళంలో ఒక రూపాయితో సాధ్యపడే అచ్చుపనికి మనం రెండు రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తున్నది. దానికి ముఖ్య కారణం తెలుగు ముద్రణకు 405 అక్షరాలు కావలసి రావడం, అచ్చుకూర్పువారు ఎంతో కష్టపడితేనేగాని కూర్పులో త్వరితగతిని సంపాదించ లేకపోవడమూను. ఈ అక్షరాల సంఖ్యను తగ్గించి, లేక కొన్ని మార్పులు చేసి యంత్రసౌకర్యానికి అనుకూలంగా లిపిని మార్చుకోవడం మనకు మంచిదేమోనను విషయం పరిశీలించవలసిన అవసరం ఎంతయినా వున్నది. లిపి, శీఘ్రలేఖనలిపి, ముద్రణ లిపి, విద్యుల్లిపి విషయమై పరిశీలించి దేవనాగరిలో తగిన మార్పులను చేయడానికి భారతప్రభుత్వం తరఫున రాష్ట్రపతి రాజేంద్రబాబుగారు ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీవారు కొన్ని మార్పులను

సూచించి ఇంగ్లీషులో సాధ్యపడే త్వరగతిని, సౌలభ్యాన్ని దేవనాగరిలిపిలో సాధించడానికి కొన్ని సూచనలను చేసి వున్నారు. మన ఆంధ్ర ప్రభుత్వంకూడా ఈ విషయమై కొంత పరిశోధన జరిపించడం అవసరం.

మన సంక్షిప్త లిపికూడ సరియైన అభివృద్ధిలో లేదు. దానికి ముఖ్యకారణం ఇంతవరకూ ప్రభుత్వాదరణ లేకపోవడమే! సంక్షిప్త లిపిని అభివృద్ధిలోనికి తేవలసిన అవసరం ఎంతైనా వున్నది. సంక్షిప్త లిపి మన పరిపాలననూ, వ్యాపార వ్యవహారాలనూ సమర్థవంతంగా నడిపించడానికి అవసరమైపోయినది. ప్రస్తుతం ఇంగ్లీషు సంక్షిప్తలిపిలోవున్న సౌకర్యాలను మనం మన తెలుగుకు కూడ సంపాదించాలి. దేశానికంతటికీ ఒకేలిపి కావాలని కోరేవారు దేశానికంతటికీ ఒకే సంక్షిప్తలిపి కావాలని కోరడానికి వీలులేదు. సంక్షిప్తలిపి భాషను సంబంధించినట్టిది. అందుచేత ప్రతి భాషకూ ప్రత్యేకంగా సంక్షిప్తలిపిని అభివృద్ధి చేస్తేనేగాని అది మనకు ఉపయోగకరంకాదు. ప్రభుత్వం తెలుగు సంక్షిప్తలిపికి సంబంధించినటువంటి కార్యక్రమమును ఏర్పాటుచేసి పరీక్షలు నడిపించి యోగ్యులైన యువకులకు ప్రోత్సాహం ఇవ్వాలి. పిట్మను సిస్టమ్‌నుంచి అనుకరించి ఉపయోగపడుతున్న మన సంక్షిప్తలిపి పద్ధతిలో చాలా మార్పులు చేయవలసి వున్నది. ఇప్పుడు మనకు ఉన్న సంక్షిప్త లేఖకులు తమ ప్రతిభవల్ల పైకి వచ్చినవారేగాని, పద్ధతివల్ల పైకి వచ్చినవారు కాదు. ఈ ప్రతిభావంతులైన లేఖకులతో పద్ధతికూడా ప్రామాణికంగానూ, ప్రయోజనకరంగానూ చేయవచ్చును.

తగిన ప్రోత్సాహమిస్తే తెలుగుదేశంలో సంక్షిప్తలేఖనం అభివృద్ధికొరకు పాటుపడే వ్యక్తులు, లేఖకులు ఎందరో వున్నారు. ప్రతిభావంతులైన లేఖకులశక్తికి సామాన్యమైన పద్ధతి తోడ్పడితే ఒక్క 5 సంవత్సరాల్లో యాంత్రికంగా మాట్లాడుతుంటే హెచ్చు మాటలను వ్రాయడానికి అవకాశం కలుగవచ్చును. ఇంగ్లీషు, హిందీ భాషలలో ఇప్పుడు నిముషమునకు 200 లకంటే ఎక్కువ మాటలను వ్రాయగలుగుతున్నారని మనం జ్ఞాపకం వుంచుకోవాలి. శాస్త్రీయంగా మనం ఈ పద్ధతిని అభివృద్ధిపరిస్తేనేగాని అంత త్వరితగతి మన తెలుగుకు రాదు.

రోమన్ లిపిలో 23 అక్షరాలే వున్నాయనీ, అందుచేత అది చాలా సులభమైనదనీ, అందులోవున్న ముద్రణసౌలభ్యం, లేఖనసౌలభ్యం ఇతర భాషలకు లేదనీ కొంతమంది వాదన చేస్తున్నారు. రోమన్ లిపిలో 23 అక్షరాలే

ఉన్నప్పటికీ నాలుగు తరగతుల అక్షరాలు (రెండు వ్రాతతరగతులు, రెండు అచ్చు తరగతులు) ప్రతి విద్యార్థి నేర్చుకోవాలని, అందువల్ల రోమన్‌లిపి అక్షరాలలో 26 కు బదులు 104 అక్షరాలు నేర్చుకుంటేనేగాని వ్రాయనూ, చదవనూ శక్తి కలుగదనే అనే విషయం మనకు బోధపడుతున్నది. 26 అక్షరాలు వున్నందువల్లనే అది ముద్రణ, లేఖనలకు సులభమైనప్పటికీ రెండు తరగతుల అక్షరాలకోసం 52 అక్షరాలు ముద్రణలో అమర్చవలసి వుంటుంది. లిపి విషయంలో మనకు వ్రాతకూ, అచ్చుకూ సమానమైన సౌకర్యం కావాలి. మనం ఇంతవరకూ వ్రాత సౌకర్యాలు [illegible] కోరినందువల్ల మన లిపిలో [illegible] వ్రాతకు [illegible] వైవిధ్యం విస్తరిల్లుతూ వచ్చింది. ఈ కారణంగా మన సంయుక్తాక్షరాలు విపరీతంగా పెరిగిపోయి, అక్షరాలు కూడా [illegible] ప్రత్యేక [illegible] వలయాకారంగా ఏర్పడ్డాయి. భారతీయ లిపులను పరిశీలించినట్లైతే [illegible] తెలుస్తుంది. మూలలిపుల విస్తారం, పరిణామము వ్రాత పరికరాల ననుసరించి మారుతూ వచ్చింది. హిందూదేశంలో వ్యాప్తిలో వున్న 14 భాషలున్నా 10 లిపులే [illegible] వున్నవన్న సంగతి మనం జ్ఞాపకం వుంచుకోవాలి. ఉదాహరణకు అస్సామీ, బెంగాలీలకు ఒకే లిపి. సంస్కృతం, మరాఠీ, హిందీలకు ఒకే లిపి. గుజరాతి, పంజాబీలను కూడా దేవనాగరి లిపిలో వ్రాయవచ్చు. పోతే ఒరియా, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళములకు మాత్రమే లిపులలో భేదము. తెలుగు, కన్నడ లిపులలోని భేదము చాల స్వల్పమన్న విషయం మన మెరిగినదే. ఈ లిపులను ఉపయోగించుకొనే జనసంఖ్య హిందూదేశములో ఈవిధంగా వుంటుంది.

1. నాగరి 22,00,00,000 2. బెంగాలీ 3,50,00,000 3. తెలుగు, కన్నడం 5,00,00,000 4. అరవం 2,50,00,000 5. మలయాళం 1,50,00,000 6. ఒరియా 1,50,00,000.

దీనినిబట్టి మనదేశంలో నూటికి 60 వంతులు నాగరిలిపి, 16 వంతులు తెలుగు, కన్నడలిపులు, 11 వంతులు బెంగాలీ, 7 వంతులు అరవం లిపి ఉపయోగపడుతున్నారని, మిగత 7 వంతులూ మలయాళం, పార్సి, కాశ్మీరి లిపులు ఉపయోగిస్తున్నారని తెలుస్తుంది. ఈ 10 లిపులలో ఏదో ఒక్కదానికిమాత్రం ప్రాముఖ్యతనిచ్చి మిగతవాటిని రూపుమాపడం అసంభవం.

ఈ పది లిపులలోనూ యంత్రసౌలభ్యంకోసం మార్పులు చేయడంకూడా కష్టమే. ఈ పది లిపులను తోసిపుచ్చి సౌకర్యంకోసం రోమన్‌లిపిని స్వీకరించడం కూడా అసంభవం. అందుచేత సార్వదేశిక దృష్టితోనూ, ప్రాదేశిక దృష్టితోనూ గూడా అత్యధిక సౌకర్యంగల, సంఖ్యాబలంగల లిపులను ప్రభుత్వం ప్రోత్సహించక తప్పదు. ఈ సందర్భంలో మనం ముఖ్యంగా జ్ఞాపకం వుంచుకోవలసిన సంగతి భారతీయ భాషలన్నింటికీ ఒకసూత్రప్రాయంగావున్న వర్ణమాల. మన లిపులన్నీ స్వల్పస్వభావభేదము, ఉచ్చారణ భేదము, వ్రాత భేదము ఉన్నప్పటికీ కూడా ఒకే వర్ణమాలా సూత్రములో గ్రుచ్చబడివున్నాయి. రోమన్‌లిపిని మనం ఒప్పుకుంటే ఈ సూత్రం పనిచేయదు. ఈ సూత్రాన్ని మనం విడిచిపెడితే మన భాషలన్నిటికీ పరిణభూతమైన వర్ణసామ్యం, ఉచ్చారణసామ్యం అనుసరించబడదు. భారతీయ వర్ణమాల శాస్త్రీయమైనదే కాక, పరిపూర్ణమైనది కూడాను. అందుచేత మనం దీని విడువరాదు. రోమన్‌లిపికి బదులు సంఖ్యాబలం, శాస్త్రబలం, పూర్ణత్వం గలిగిన లిపి నాగరలిపి ఒక్కటే. భారతీయ భాషలకు రోమన్‌లిపిని ఉపయోగిస్తే మనకు అచ్చుఖర్చు నూటికి 25 వంతులు పెరుగుతుందని చాలమందికి తెలిసినదే. నాగరిలిపిలోని స్వరవ్యంజనసామరస్యము పరిపూర్ణమైనది. రోమన్‌లిపిలో ఈ సౌకర్యంలేదు. రోమన్‌లిపియే కావలెనని కోరేవారు చూపించే అంతర్రాష్ట్రీయదృష్టి ప్రాధాన్యంకూడా పరిగణించవలసింది కాదు. అట్టి ప్రాధాన్యం కావలెనని కోరేవారు అంతర్జాతీయ లిపినీ, భాషనూ నేర్చుకోవచ్చు.

ఎప్పటికైనా మనం అచ్చుకోసం దేవనాగరిలిపిని, వ్రాతకోసం ప్రాదేశిక లిపినీ, అనగా మన ప్రదేశంలో తెలుగులిపిని ఉపయోగించుకొంటే, బాగుంటుందేమో ఆలోచించుకోవాలి. మనం తెలుగు అంకెలను విడిచిపెట్టి ఇదివరకే రోమన్ అంకెలను స్వీకరించాము. వ్రాయ, చదువ నేర్చిన ప్రతిపాఠకుడూ 50 నాగరి అక్షరాలనూ 50 తెలుగు అక్షరాలనూ నేర్చుకోవడం అసంభవంకాదు. రోమన్ లిపిలోవలె ఒకే వర్ణమాలకు నాలుగు తరగతులకు బదులు ఒక వర్ణమాలకు రెండు తరగతుల అక్షరాలు మనం నేర్చుకోవలసి వుంటుంది. దానివల్ల మనం అభివృద్ధిచేసే ముద్రణ లేఖన లిపి, ముద్రణలిపి, విద్యుల్లిపి, నాగరి చేసికొనవచ్చు. దానివల్ల దేశం అంతటా ఒకేమాదిరి యంత్రాలు ఉపయోగపడతాయి. భాషా భాషకూ యంత్రం, టైపులూ, లైనోటైపులూ, మోనోటైపులూ మార్చవలసిన అవసరంలేదు. సంస్కృతానికి ఇదివరకే మనం ఈ లిపిని ఒప్పు

కున్నాము. దేవనాగరిలిపి అచ్చు లిపికి వాడుకుంటే కోట్లకొలది రూపాయలు కలిసివస్తాయి. సార్వదేశిక దృష్టిలో, ప్రతి భారతీయునకు ఒక సామాన్యలిపి లభ్యమౌతుంది. వ్రాత సౌలభ్యంగలిగిన మన ప్రాంతీయలిపిని వ్రాతకోసం మనం ఉపయోగించుకొనవచ్చు. ఈ కార్యక్రమాన్ని మనం ఒప్పుకుంటే నాగరిలిపిని స్కూళ్ళలో నిర్బంధంగా నేర్పించవచ్చు. కొంతకాలంవరకూ అచ్చునకు రెండు లిపులూ వాడుకొనవచ్చు. తరువాత తరువాత సౌకర్యం ప్రకారం మార్పులు చేసుకోవచ్చు. ఎంత ప్రయత్నం చేసినా అచ్చు లిపికీ, వ్రాత లిపికీ భేదము వుండకతప్పదు. ఇప్పుడాంధ్ర దేశంలో వాడుకలోవున్న తెలుగులిపి కన్నడలిపికి సమీపంగా వుంటుందనే విషయం, ఇరుగు పొరుగు లిపుల ప్రభావం మన వ్రాత మీద కూడా పడుతుందనే విషయం చూస్తూనేవున్నాము.

మన పరిపాలనా సౌకర్యానికి, ప్రజాహిత జీవనానికి ఉపయోగపడే సాహిత్యానికి మనం వాడుకొనే భాషలో ఇప్పటికి ఇంకనూ మాండలిక భేదాలు పోలేదు. మాండలికంగావున్న శబ్దాలను పోగుచేసి వాటిలో ఎక్కువగా వ్యవహారంలోవున్న శబ్దాలకు ప్రోత్సాహం ఇవ్వడం ఎంతైనా అవసరం. స్కూళ్ళలో బాలబాలికలకు నేర్పించే వాఙ్మయ పుస్తకాలలో కూడా మాండలిక భేదాలు వున్నాయి. ఈ భేదాలు పోవాలంటే అఖిల భారత దృష్టితో కాకపోయినా, కనీసం ప్రాంతం హక్కుగలిగిన విద్యావేత్తలైనా ఒకదానిని ప్రమాణ్యం నిర్ణయించాలి. ఉమ్మడి ప్రభుత్వంలో వున్నందువల్ల మనం ఈ సౌకర్యాన్ని పొందలేక పోయినాము.

ప్రజాస్వామిక యుగంలో ఉన్నప్పటికీ ఇంతవరకూ మన గ్రామ్య, గ్రాంథిక భాషావాదాలు అంతమొందలేదు. పాఠశాలలలోనూ, కళాశాలల లోనూ విద్యాభ్యాసముచేసే మన బాలబాలికలు ఈ వివాదాలవల్ల ఎంతో కష్ట పడుతున్నారు. ఆధునిక వాఙ్మయాన్ని సృష్టించే రచయితలకు కూడా ఈ భేద భావం బల్లెపు పోటులా వున్నది. అందుచేత మన ప్రభుత్వం అనుదినమూ పరివర్తన పొందే భాషకు ప్రోత్సాహమివ్వాలి. వాడుకలో నున్నటువంటి నిర్దుష్టమైన, విశిష్టమైన శైలిలో వ్రాయబడిన పుస్తకాలను పాఠ్య పుస్తకాలుగా ఉపయోగించడానికి అంగీకరించాలి.

అఖిల భారతీయ దృష్టితో మనం విడిచిపెట్టడానికి వీలులేదని అనుకొం టున్న ఇంగ్లీషును వదిలించుకొనే విషయంలో కూడా కొంత పరిశీలనచేద్దాం. ఉన్నత విద్యావిధానానికి, పరిపాలనా సౌలభ్యానికి ఇంగ్లీషు ఎంతో చాలా అవసరమనికదా మనం తలుస్తున్నది? ఈ విషయమై ఇదివరకే ఎన్నో సభలూ,

సమావేశాలూ జరిగి చర్చలు జరిగినాయి. భారత ప్రభుత్వంద్వారా ఏర్పడ్డ యూనివర్సిటీ కమిషన్ వారుకూడా సుప్రసిద్ధ ఆంధ్రనాయకులైన, ప్రస్తుత భారత ప్రభుత్వ ఉపాధ్యక్షులైన రాధాకృష్ణపండితుని నాయకత్వంక్రింద కొన్ని సూచనలు చేసియున్నారు. మన భారతీయ సంవిధానాన్ని ప్రాదేశిక భాషలలోనికి తర్జుమా చేసే సందర్భంలోకూడా రాష్ట్రపతి రాజేంద్రబాబుగారి మార్గదర్శకత్వంలో కొన్ని నిర్ణయాలు జరిగినాయి. మొన్న మొన్ననే పూనా విశ్వవిద్యాలయంవారి ఆధిపత్యంలో జరిగిన సమావేశంలోకూడా కొన్ని తీర్మానాలు జరిగినాయి. భారత ప్రభుత్వ విద్యాశాఖలో ఉన్నత విద్యాభ్యాసానికి కావలసిన భాషాశైలి నిర్ణయం చేయుటంకోసం వివిధ భాషలకు చెందిన బహుభాషా కోవిదులకూటం ఒకటి పని చేస్తూవున్నది. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రభుత్వాలు వ్యయప్రయాసలతో కొన్ని ప్రయత్నాలు చేస్తున్నవి. వీటిఅన్నిటి పరిణామమువల్లా ఏర్పడబోయే కార్యక్రమాలు ఈ క్రింద విధంగా వుంటాయి.

1. ఉన్నత విద్యాభ్యాసంలో ఉపయోగపడే మాటల విషయంలో మానవ, సాంఘిక శాస్త్రాలకు సంబంధించినంతవరకూ భారతీయ పదాలనే వాడాలి. ఈ పదాలు అఖిల భారతీయ దృష్టితో ఏర్పాటు కావాలి. దీని ఫలితంగా ఆర్థిక, రాజనైతిక రంగాలలో పనిచేసే వ్యక్తులకూ శిక్షణ ఇచ్చే, శిక్షణ పొందే వ్యక్తులకూ ఒక భాషా ప్రాంతంనుండి మరొక భాషా ప్రాంతానికి పోయినప్పుడు ఎక్కువ ఇబ్బంది కలుగకూడదు. అంటే విశ్వవిద్యాలయాల్లో బిఎవరకు ఉపయోగపడే శబ్దాలు అఖిలభారతీయ శబ్దాలుగా వుండాలి.
2. భౌతిక శాస్త్రాలకు సంబంధించిన శబ్దాలు అంతర్జాతీయ పదాలుగా వుండవచ్చు. అంటే పాశ్చాత్య శబ్దాలను యథాతథంగా ఉపయోగించుకుంటూ భారతీయ వ్యాకరణ పద్ధతి ప్రకారం మార్పులు చేసుకోవచ్చు. కాని, భారతీయ భాషలకు సంబంధించిన పదాలను అఖిలభారతీయ దృష్టితో నిర్ణయించాలి.
3. ప్రదేశ చట్టసభలలోనూ, పార్లమెంటులోనూ చట్టాలకూ, రాజకీయ ఆర్థిక విషయాలకూ సంబంధించిన పదాలను అఖిల భారతీయ దృష్టితో నిర్ణయించి వాటినే అందరూ ఉపయోగించుకోవాలి.

ఈ కార్యక్రమంవల్ల మనదేశంలోని వేదవేదాంత సమ్మతములైన సంప్రదాయాలకూ శాస్త్రాలకూ సంబంధించిన మన పదావళులు భారత భూమికంతటికీ ఒకటిగా ఏ విధంగా ఏర్పడిందో అదే విధంగా అనతికాలంలో భారతావనిలో అంతర్రాష్ట్రీయ సామాన్య శబ్ద సమూహం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమం 1950 వ సంవత్సరంలో మన సంవిధానం 341 వ సూత్రం ప్రకారం ఏర్పడే కమిషన్ వ్యక్తపరిచే నాటికి పూర్తి కావాలి.

పుస్తక పరిచయం

(సమీక్షకుగాను రెండుప్రతులు పంపవలెను—సంపా॥)

కిన్నెర

(సంక్రాంతి సంచిక)

ప్రాప్తిస్థానము : 16. లోన్‌స్క్వేర్. మద్రాసు 1.

వెల : రు. 2—0—0

కిన్నెర ఆరు సంవత్సరాలు దాటి ఏడో సంవత్సరంలో ఈ సంచికతో కాలు పెడుతున్నది. ఈ ఆరు సంవత్సరాలనుండీ కిన్నెర ఆంధ్రసాహిత్యలోకానికి చేసిన సేవ అపారమైనది.

ఈ సంచిక సర్వాంగసుందరంగా అందమైన ముఖచిత్రంతో వెలువడినది. అనేకులు ప్రముఖ రచయితల వ్యాసాలు ఈ సంచికలో ప్రచురించబడినవి. వాటిలో భావకవులు, తెలుగు సాహిత్యంలో నవల, నవల—ప్రభావాంశాలు అనే వ్యాసాలు ప్రత్యేకంగా పేర్కొనదగినవి.

ఈ సంచికలో జానపద వాఙ్మయాన్నిగూర్చి నాలుగు వ్యాసాలున్నవి. మూడు వ్యాసాలు తెలుగు జానపద వాఙ్మయానికి, ఒకటి హిందీ జానపద వాఙ్మయానికి సంబంధించినవి. 'జానపద గేయాలు - కొన్ని విశేషాలు' అనే వ్యాసంలో శ్రీ నిడదవోలు వెంకటరావుగారు జానపద గేయములను తొలిగా సేకరించిన J. A. Boyle గారిని, వారికృషిని పాఠకలోకానికి తెలియపరచినారు. జానపద గేయాల ఛందస్సునుగూర్చి వారు చేసిన సూచనలు భావి పరిశోధకులకు మార్గదర్శకములు. 'అల్లో నేరేళ్ళు' గేయాల ఉత్పత్తినిగూర్చి వారు చెప్పింది కొంత బాగానేవున్నా ఇంకా ఇంకా పరిశోధించవలసిన విషయమే. అలమ్ అను శబ్దం అల్లోగా మారిందని వారభిప్రాయపడినారు. కాని అల్ల శబ్దమే అల్లోగా మారిందేమో! ప్రశ్నార్థంలో అల్లశబ్దం వాడుకలో ఉంది. అల్లోనేరేళ్ళను అల్ల నేరేళ్ళని కూడా అంటారు. నేరేడుచెట్లు రెండు విధాలు. ఒకటి అల్లనేరేళ్ళు వీనినే పెద్ద (వృద్ధమైన) నేరేళ్ళంటారు. రెండవి చిన్ననేరేళ్ళు. వీటిని తెలంగాణంలో కుక్కనేరేళ్ళు, గోదావరి మండలంలో కాకినేరేళ్ళని అంటారు. పెద్ద రేవువద్దను గంగానమ్మదగ్గరున్నట్టే పెద్ద (వృద్ధమైన) నేరేళ్ళను అల్ల (అల్లో) నేరేళ్ళనటం సమంజసమే. ఏమైనా ఈ విషయం ఇంకను పరిశోధించవలసినది. ఏది ఏటావున్నా నిడదవోలు వెంకటరావుగారి వ్యాసం మాత్రం వారేఅన్నట్లుగా పరిశోధనకు దోహదం కలిగించేదిగానుంది. రెండవది శ్రీపాద గోపాలకృష్ణమూర్తి 'దేశీ సారస్వత విభూతి' అనే వ్యాసం. ఇదివరకు వారాంధ్రలోకానికి పరిచయంచేసిన ముద్రితా ముద్రిత జానపద వాఙ్మయ సంపద వేదంవారి మాటల్లో చెప్పుకోవాలంటే 'పండితపామరుల గుండె సిరుగా' ఉంది. జానపద వాఙ్మయ పరిశోధకులకు వారి వ్యాసం కనువిప్పు. ఈ వాఙ్మయ భాగరాశి

పారగమ్యాలు. "తెగిపోయిన జాతీయతా సూత్రాలను మళ్ళీ దొరకబుచ్చుకొని తెలుగు జాతికి సహజమైన వృద్ధిం సమకూర్చటానికి" వారు సూచించిన సాధనలు ఆదరణీయాలు.

మూడవది టేకుమళ్ళ కామేశ్వరరావుగారి హరిహరీ పదాలనే" వ్యాసం. వారొక్కొక్క పదమే తీసుకొని దాని మంచి చెడుగులూ పుట్టుపూర్వోత్తరాలు వివరిస్తూ పోతున్నారు. వారి విమర్శనం విషయవివేచనం తలస్పర్శిగా ఉంది. జానపద గేయాల కిదివరకే ఎన్నో పేర్లున్నవి వాని పుట్టువు తెలుసుకోవటమే పరిశోధకులకు కష్టంగా ఉన్నది. అటువంటి సమయాన టేకుమళ్ళవారు హరిహరీ పదాలనే కొత్త నామకరణం ఒకటి చేసి ఈ సమస్యను మరికొంత క్లిష్టం చేస్తున్నారేమో! అలాంటి పదాలను ఏవో కథా గేయాల్లో చెప్పి కొంత సౌలభ్యం చేకూర్చితే బాగుండును.

సర్వాంగ సుందరంగా కిన్నెర సంక్రాంతి సంచికను వెలువరించిన శ్రీ పందిరి మల్లికార్జునరావుగారి కృషి ఎంతో అభినందించదగియున్నది.

సారణి

రచయిత: (కావ్య సంపుటి) వెల:
శ్రీ సి. హెచ్. ఆచార్య. 0-4-0 అణాలు
ప్రచురణ: నవ ప్రచురణ సమితి C/o గోలకొండ పత్రిక, హైదరాబాద్.

పీఠికలో శ్రీ దా. దాశరథిగారన్నట్లు ఆచార్యగారి ప్రతి కృతిలోనూ మహోత్సాహము, సుందరత గోచరిస్తాయి. అర్థంకాని అలంకారాలూ, అనవసర పదాడంబరంగానీ వీరిగీతాల్లో కన్పించవు. ఈ 'సారణి' (పిల్లకాల్వ) లో — గలగలమనే గేయతరంగాలలో — కొన్ని మాత్రాఛందస్సులలో నడిస్తే మరికొన్ని ముక్త ఛందస్సులలో దౌడుతీస్తున్నాయి. 'సవరింపు' అనే శీర్షికలో కవిగారు చక్కని భావ చిత్రాలందించారు. 'విహరిస్తున్నాయి నల్లని మేఘాలు, చింతతప్త హృదయస్థ భావాలలాగు; వీచిపోతున్నది గాలి అలలవలె దురదృష్టవంతుల స్వప్నాలలాగు' ఇట్లాంటి మాట బొమ్మలు కావ్యమంతా అక్కడక్కడ లభిస్తాయి. కథ, చందమామ, చిలుక, మంచి దేవుడు మున్నగు బాలగీతాలు పిల్లల మనస్తత్వానికి సరిపడేలాగున్నాయి. "ఆకాశానికి త్రాసుకట్టి, ప్రాకారానికి ప్రయత్నించి, దారి త్రోవలో విలువైనదై జారిపోయానోయ్" అనే గీతికలో భావనాశక్తి విదితమవుతుంది. 'పతితులారా, పతితులారా, నైరాశ్య పుటగ్నిలోన పడిమాడే జీవులార' మున్నగు చరణాల్లో శ్రీ శ్రీ కంఠం హెచ్చుగా వినిపిస్తుంది. సమకాలీన కవుల ఛాయలు పడినంత మాత్రాన అనుకరణలని త్రోసి పుచ్చడానికి వీల్లేదు. ఆచార్యగారు తమ సహజకవితా ప్రతిభకు మెరుగులు దిద్ది మరెన్నో కావ్యఖండికల వివేకంసృష్టిస్తారని విశ్వసించవచ్చు. "సినారె"

నయా జమానా
(కవితా సంపుటి)

రచయిత: శ్రీ వి. శశాంక. — వెల: రూపాయి.

ప్రచురణ: కళాకేళి ప్రచురణాలయం, సామర్లకోట.


ఈ కవితా సంపుటిలో "నయాజమానా" అనే సుదీర్ఘ గీతంతో పాటు ఇతర కావ్య ఖండికలు చేర్చబడినవి. కవియువకుడు కావడంవల్ల ప్రతిగీతంలో భావోద్వేగం నిండుగా కన్పిస్తుంటుంది "నయాజమానా" అనే గీతం చాలావరకు ఆశ్వాసాలలో నడుస్తూ హాయిగొలుపుతుంది. అయితే మధ్యమధ్య 'విశ్వసాంస్కృతిక స్వేచ్ఛాయుత వారి' వంటి అనవసర సమాసాలు అడ్డొస్తుంటాయి. మొత్తం గీతాలలో 'కపోతోత్సవం' బాగుంది "కష్టం మెసలుదాము. పిచ్చుకలు పెంచుదాం. వెలుగును సంధ్యాపిలాం. తెలితెల్లి తూగుటూయలుగాంచి పావురా: స్వాగత గీతాన్ని పాడి, ఆహ్వానిస్తున్నామే" అని కపోతాన్ని సంబోధించి శశాంకగారు కవులకు గల శాంతి కాముకత్వాన్ని స్పష్టంచేశారు. 'వసంతగీతి'లో వీరు చక్కని భావుకతను ప్రదర్శించారు. వనజాజి కనుగీటి కవ్వించునన్న. మల్లె మనస్సును విప్పి మాటాడునాతో అని పూలతో అనుకొనే వీటిలో అనవసరంగా 'ఎర్ర' శబ్ద ప్రయోగం అనేక పద్యాలలో కన్పించడం ఆశ్చర్యం వేస్తుంది 'జీవితకాగితం' 'మనోఫలకం', వంటివి కవిగారు కొంచెం జాగ్రత్త పడితే బాగుండేవి. కవి రాజహంస టేకేటి సాహిత్యకళంగారి కుమారుడు కావడంవల్ల శశాంకగారికి బాల్యంనుంచే కావ్యవ్యాసంగానికి చక్కని అవకాశం లభించింది. వీరిలో సహజంగా వున్న ప్రతిభావిహ్నా మరింతగా బాహ్యర్య మానం అయ్యే అవసరముంది. కవిగారి అవసరాన్ని గుర్తిస్తారని ఆశ. "పివారె"

పుస్తక స్వీకారము

1. భూ సంపత్తి. శ్రమదాన ఉద్యమం —శ్రీ చుండి జగన్నాధం.
2 జీవనదానము ..
3. భూదేవి (నాటిక) —శ్రీ వరాల రామారావు.
4. పుష్పవల్లి (కవితా సంగ్రహము) —శ్రీ కోగంటిదుర్గా మల్లికార్జునరావు.
5. బాలనీతి శతకము (శతకము) —శ్రీ వాకాటి పెంచలరెడ్డి.
6. జగన్నాథ రథచక్రాలు (వాక్చిత్రాలు) —శ్రీ పులిపాక జగన్నాథరావు.
7. మిన్నేరు (జానపద గీతాలు)—సంకలనకర్త శ్రీ నేదునూరి గంగాధరం.



ప్రపంచ శాంతిదూత
పండిత జవాహర్‌లాల్ నెహ్రూ



నాగాం చెరువులో సూర్యాస్తమయం

Edited, Printed and Published by V. Anjaneya Sharma, 127 Residency Road
Title Printed at The Modern Printing House, 511 Jambagh Road, Hyd-Dn